APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 10-12-2024 | సంపుటి : 15 | సంచిక : 152 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఎర్రగొండపాలెంలో 'సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

2లో



**విలేకరులు కావలెను!**

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

## రాజ్యసభ బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

- మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులు ఖరారు
- ఆర్.కృష్ణయ్య, రేఖా శర్మ, సుజీత్ కుమార్‌కు చోటు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్య, హర్యానా నుంచి రేఖా శర్మ, ఒడిశా నుంచి సుజీత్ కుమార్ పేర్లను ఖరారు చేసింది. బీసీ ఉద్యమ నేత కృష్ణయ్య ఇటీవల వైసీపీకి, రాజ్యసభ స్థానానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ ఆయనకు మరోసారి అవకాశం కల్పించింది. ఇక రాజ్యసభ ఉపఎన్నికల

మిగతా 2వ పేజీలో...

## మీ ప్రసంగంలో వీరోచిత కేసీఆర్ పోరాట ప్రస్తావన ఏది?



- రేవంత్‌ను నిలదీసిన బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్
- ప్రతిపక్షాలను బంధించి, గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్ర
- మీ సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్న డిసెంబర్ 9 ప్రస్తావన
- విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు ఏ మొఖం పెట్టుకోని రావాలె?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏక పక్షంగా చరిత్ర లో డిసెంబర్ తొమ్మిదో తారీఖు ప్రస్తావన.మీరు చేసిన

మిగతా 2వ పేజీలో...

# గులాబీదళం.. కదనరంగం!

- అసెంబ్లీ సెషన్స్ తొలినాడే టీ షర్టులతో రచ్చ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్, ఉద్రిక్తత
- ఏడు బిల్లులు ప్రవేశ పెట్టడానికి సర్కార్ సిద్ధం
- ఆ టీషర్టులతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ గేటు బయట అడ్డుకున్న పోలీసులు
- ఢిల్లీలో అదానీతో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీ సమావేశాలు తొలిరోజే బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టి నిరసన తెలియజేయడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. దీంతో అసెంబ్లీ దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నేడు అసెంబ్లీ శీతాకాలం సమావేశాలు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యాయి. తొలిరోజు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.

**ఏడు బిల్లులు సిద్ధం..**

అంతేకాదు సభలో ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రవేశపెట్టడానికి కూడా రేవంత్ సర్కార్ సిద్ధమైంది. అయితే ఇదే సమయంలో సభలో అధికార పార్టీని నిలదీయడానికి అనేక అంశాలతో వ్యూహం సిద్ధం చేసుకున్న బి ఆర్ ఎస్ నేతలు అదాని రేవంత్ భాయ్ భాయ్ అంటూ రాసి ఉన్న టీషర్ట్ ను ధరించి నేడు అసెంబ్లీకి వచ్చారు.

**గలాబీలను అడ్డుకున్న పోలీసులు..**

అయితే అసెంబ్లీ గేటు బయట పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధరించిన టీ షర్టుల పైన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆ టీషర్ట్ లు ధరించి లోనికి వెళ్లకూడదని వారు పేర్కొన్నారు దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.తాము అలానే అసెంబ్లీకి వెళ్తామని పట్టుబట్టారు.టీ షర్టులతో ఎందుకు అసెంబ్లీకి వెళ్ళకూడదో? చెప్పాలని వారు వాదించారు. దీంతో అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది.

**ఢిల్లీలో అదానీతో కుస్తీ గల్లీలో దోస్తీ..**

ఢిల్లీలో అదానీతో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అలాగే లోనికి వెళ్తామని పట్టుపట్టారు. ఇక రేవంత్ రెడ్డికి ఎంత చెప్పినా వినడం లేదని అందుకే మాకు టీషర్ట్సు ఇచ్చి అసెంబ్లీ లో నిరసన తెలియజేయమన్నారు అంటూ కేటీఆర్ సైతం చురకలాంటించారు.

## గోవిందా హరి గోవిందా!

- కాంగ్రెస్ వైఫల్యాలపై పాట పాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- చప్పట్లు కొడుతూ ఎమ్మెల్యేల పాటకు గొంతు కలిపిన కేటీఆర్

2లో

# పల్లెపోరుకు నల్లగొండ జిల్లా సన్నద్ధం




- బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్
- 7,392 వార్డుల్లో ఓటరు జాబితా ప్రకటన
- బ్యాలెట్ పద్ధతిన పంచాయతీ ఎన్నికలు నిర్వహణ
- ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం
- ఏపీ బ్యాలెట్ బ్యాక్సులు తెప్పించిన అధికారులు
- పాత మూడు రెవెన్యూడివిజన్లలో మూడు విడతల్లో ఎన్నికలు

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఈసారి పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు జనాబా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బీసీ జనాభాను తేల్చేందుకు ఇంటింటి కుటుంబ సర్వే ఇప్పటికే పూర్తిచేసి ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టింది. బీసీ కమిషన్ కూడా జిల్లాల వారీగా తిరిగి అభిప్రాయ సేకరణ చేపట్టింది. సర్వే వివరాలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అందిన తర్వాత ఎన్నికల ప్రక్రియ చేపట్టనుంది. పల్లెపోరుకు నల్లగొండ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉ ఒడడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించిన అధికారులు. ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ నుంచి బ్యాలెట్ బాక్సులు తెప్పించారు. ప్రస్తుతం నోడల్ అధికారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వం ఎప్పుడు ఆదేశించినా ఎన్నికలు నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

**7,392 వార్డుల్లో ఓటరు జాబితా ప్రకటన**

పంచాయతీ ఎన్నికల నిర్వాహణ కోసం అధికారులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రకటించారు. జిల్లాలోని మొత్తం 868 పంచాయతీల్లో 10,59,263 మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 856 పంచాయతీల్లోని 7,392 వార్డుల్లో ఓటర్ల జాబితాను ప్రకటించారు. మిగిలిన 12 పంచాయతీల్లోని 90 వార్డుల్లో ప్రకటించాల్సి ఉంది.

**బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు..**

పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పద్ధతిన నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 7,482 వార్డులు ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఉన్న 3,676 బ్యాలెట్ బాక్సులు సరిపోవని తేల్చిన అధికారులు ఆంధ్రప్రదేశ్ నుంచి మరో 2,200 బ్యాలెట్ బాక్సులను తెప్పించారు. ప్రస్తుతం వాటిని పరిశీలించి సరిగా లేని వాటికి మరమ్మతు చేస్తున్నారు. మిగిలిన వాటికి ఆయిలింగ్ చేసి సిద్ధం చేయిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఒక్కో విభాగానికి ఇన్‌చార్జిలుగా నోడల్ అధికారులను గుర్తించాలని ఆదేశాలు రావడంతో.. జిల్లాస్థాయి అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల సిబ్బంది ఎంతమంది అవసరమనే దానిపై నివేదిక సిద్ధం చేస్తున్నారు.



**మూడు విడతల్లో ఎన్నికలు**

పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నారు. జిల్లాలో పాత మూడు రెవెన్యూ డివిజన్ల వారీగా ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడతలో నల్లగొండ, రెండవ విడతలో మిర్యాలగూడ, మూడవ విడతలో దేవరకొండ డివిజన్ పరిధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



## భయం గుప్పిట్లో మన్యం

- మావోయిస్టుల బంద్ పిలుపు
- ఏజెన్సీలో రెడ్ అలర్ట్
- సరిహద్దుల్లో పోలీసులు
- ఐదు మండలాల్లో బంద్ ప్రభావం
- మూతపడిన దుకాణాలు
- పోలీసుల ముమ్మర తనిఖీలు
- కొనసాగుతున్న కూంబింగ్

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఏటూరునాగారం మండలం చల్పాక లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని, ఇందుకు నిరసనగా సోమవారం తెలంగాణరాష్ట్రబంద్‌కుమావోయిస్టు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే!అటువైపు మావోయిస్టుల పిలుపు, ఇటు పోలీసులు అలర్ట్ అయ్యారు.ఆదివారంతో వారోత్సవాలు ముగిశాయి. వారోత్సవాలు ముగిసిన మరుసటి

మిగతా 2వ పేజీలో...

## రెవెన్యూ శాఖ పునరుద్ధరణలో భాగమవుతాం!

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి
- రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టీజీఆర్ఎస్ఏ లక్ష్యం
- నూతన అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి
- అన్నిస్థాయిల ఉద్యోగులతో టీజీఆర్ఎస్ఏ
- టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీ ఎన్నిక




2లో

నీలగిరి వార్త
మంగళవారం
10- 12- 2024

# గోవిందా హరి గోవిందా!

- కాంగ్రెస్ వైఫల్యాలపై పాట పాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- చప్పట్లు కొడుతూ ఎమ్మెల్యేల పాటకు గొంతుకలిపిన కేటీఆర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న విషయం తెలిసిందే! అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ సంబురాలు జరుపుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయం వద్ద ఇవాళ తెలంగాణ తల్లి విగ్రహం పెడుతున్న విషయం తెలిసిందే. తాజాగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, అదానీ దోస్తీకి సంబంధించిన టీ-షర్టులతో నిరసన తెలిపారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకొని బీఆర్ఎస్ భవన్ వద్ద వదిలేశారు. వ్యాన్‌లోతరలిస్తుండగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వ



వైఫల్యాలపై ఓ పాట పాడారు.

**వ్యాన్‌లో తరలిస్తుండగా...**
గోవిందా హరి గోవిందా! కాంగ్రెస్ వస్తే గోవిందా, రైతు బంధు గోవిందా! రైతు బీమా గోవిందా, కళ్యాణ లక్ష్మీ గోవిందా,స్కాలర్ షిప్పులు గోవిందా, తులం బంగారం గోవిందా, కేసీఆర్ కిట్ గోవిందా అంటూ పాట పాడుతూ నిరసనతెలిపారు. చప్పట్లు కొడుతూ ఎమ్మెల్యేలకుకేటీఆర్ గొంతుకలిపారు.

# జీవో 46 బాధితులకు న్యాయం చెయ్యండి





- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్,ఏనుగుల రాకేష్ రెడ్డి
- ప్రజాపాలన ఉత్సవాల్లో నిరుద్యోగుల్ని భాగస్వాములను చేసుకోండి
- జనవరి 27న జరిగే విచారణలో రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండనివ్వండి
- జీవో 46 బాధితుల విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చెయ్యండి
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు
- జీవో 46 బాధితుల విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చెయ్యండి
- బాధితుల తరుపున వాదించిన సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ల బృందం

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
జీవో 46 బాధితులు తమకు న్యాయం చెయ్యాలని సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ రోజు జీవో 46 అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరి స్పష్టం చెయ్యాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని బాధితుల తరుపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ లాయర్ ఆదిత్య సొంది, జీ విద్యాసాగర్, మిథున్ శశాంక్‌లు తెలియజేశారు. తదుపరి విచారణ జనవరి 27కు విచారణ వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టులో కేసు విచారణ కు హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్, ఏనుగుల రాకేష్ రెడ్డి, సుప్రీంకోర్టువద్ద నుండి మాట్లాడుతూ ప్రజాపాలనఉత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 46 బాదితుల సమస్యలని తెలుసుకొని ఈ బిడ్డలను కూడా మీ ఉత్సవాల్లో భాగస్వాములను చేసుకోం దని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధితుల పక్షాన దండంపెట్టి ప్రాదేయపడుతున్నాం. అన్నారు. ఈ నిరు ద్యోగ యువత గురించి సానుకూలంగా స్పందించ మని కోరుతున్నామన్నారు. జనవరి 27 జరిగే విచారణలో రాష్ట్ర ప్రభుత్వం జీవో 46 బాధితుల పక్షాన నిలబడాలని కోరుతున్నాం. ప్రజా పాలన కాబట్టి పంతానికి పోకుండా తెలంగాణ గ్రామీణ విద్యార్థి, నిరుద్యోగ యువతపక్షాన నిలవాలని అన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన వాళ్ల రుణంతీర్చుకోవాలని కోరారు. తల్లి తన పిల్లలను ఏడ్పించదు. తల్లి పాత్రలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మానవీయత తో ఆలోచించి తమ వైఖరి స్పష్టం చెయ్యాలని అభ్యర్దించారు బీఆర్ఎస్ పార్టీ అండతో, కేటీఆర్ గారి సహకారం తో ఈ కేసులో జీవో 46 బాధితులు విజయం సాధిస్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇస్తూ జీవో 46 బాధితుల పక్షాన సుప్రీం కోర్టు నిలవడం శుభపరిణామని అన్నారు.

# మావోయిజం వద్దు, జనజీవనం ముద్దు

**ఏసీపీ రవి కుమార్..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఊరు మందిమర్రి గ్రామానికి చెందిన బబ్బెర రవి గత రెండున్నర 1998-1999లో ఉద్యమ బాట పట్టారు. కొంతకాలం క్రితం బబ్బెర రవి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడం తల్లి లక్ష్మీ వృద్ధ్యంలో అనారోగ్య సమస్యలతో ఉన్న విషయం తెలుసుకున్న ఏసిపి రవికుమార్ లక్ష్మీ గృహానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర సరుకులతోపాటుగా 25 కిలోల బియ్యం, దుప్పట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవి బాటలో ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప, ఉద్యమంతో సాధించింది ఏమి లేదన్నారు. జన జీవన స్రవంతిలో కలిస్తే పునరావాసం కల్పిస్తామని, రెవర్డ్ డబ్బును అందజేస్తామని, అనారోగ్యంతో ఉన్నవారికి మెరుగైన చికిత్స అందిస్తామని రవి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఏలాంటి



ఇబ్బందులున్నా చట్టపరిధిలో పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని గుర్తుచేశారు. ఉద్యమం పేరుతో అడవి బాట పట్టిన వాళ్ళు అడవిలో ఉండి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల పరిస్థితులను ఎంతమాత్రం అర్థం చేసుకోవడం లేదని అలాగే వాళ్ళ కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

# బాధ్యతారాహిత్యానికి భగత్‌సింగ్ నగర్ సాక్షి





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రతిష్టాత్మకంగా పనులకు శంకుస్థాపనలు చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయల డ్రైన్‌లు, రోడ్డుల పనులు ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యానికి నాసిరకం ఇసుక వాడటం కనీస స్థాయిలో అధికారుల పరివేక్షణ లేకపోవడంతో గుత్తెందారులు ఇష్టానుసారంగా చేసుకపోవడం కనిపిస్తుంది. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పని స్థలాలను పరివేక్షించారు. నిబంధనలు పాటించాలని, గోదావరి ఇసుక వాడాలని, నాణ్యతతో పనులు చేయాలని, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రముఖ నాయకుడు ఒరుగొండ రాజశేఖర్ లైన్ లో నడుస్తున్న డ్రైన్ నిర్మాణం కోసం వారం రోజుల క్రితం జేసీబీతో తవ్వకం జరిపే క్రమంలో భగత్ సింగ్ నగర్ ముఖ్యద్వారం వద్ద కల్వర్టు స్లాబ్ తొలగించారు. వెయ్యిలది మంది ప్రజలు వాహనదారులు ప్రయాణం చేసే మార్గాన్ని తొలగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఒరుగొండ రాజశేఖర్ అన్నారు. అభివృద్ధి పనులు కావాలి అని కానీ గుతాదా రులు ఇష్టానుసారంగా పనులు చేయడం ఒక మందమర్రి మున్సిపాలిటీకి మాత్రమే చెల్లుతుందని అన్నారు.

**కాంగ్రెస్ నాయకుడు రాయబరపు కిరణ్..**
డ్రైన్ నిర్మాణం పనులు జరుగుతున్న సమయంలో కనీస స్థాయిలో అధికారులు పరివేక్షణ లేదని కిరణ్ అన్నారు. డ్రైన్ నిర్మాణం అనంతరం తొలగించి నిర్మించాల్సిన కల్వర్టు ముందే తొలగించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హుటాహుటిన ఎందుకు తొలగించారో చెప్పేవారు లేరని అన్నారు. ఇప్పటికైనా తొందరగా కల్వర్టు నిర్మించి ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన అవసరం అధికారుల పై ఉందని అన్నారు.

# రెవెన్యూ శాఖ పునరుద్ధరణలో భాగమవుతాం!

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి
- రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టీజీఆర్ఎస్ఏ లక్ష్యం
- నూతన అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి
- అన్నిస్థాయిల ఉద్యోగులతో రెవెన్యూ టీజీఆర్ఎస్ఏ
- టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీ ఎన్నిక

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించడం కోసం ప్రభుత్వం ప్రయత్నించడం సంతోషకరమని, ఈ ప్రయత్నంలో రెవెన్యూ ఉద్యోగులుగా అందరం భాగస్వాములం అవుతామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. లక్డీకపూల్‌లోని అశోక హోటల్‌లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర స్థాయి ఆత్మీయసమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.లచ్చిరెడ్డి హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వం గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను ఎత్తేయడం వల్ల మొత్తం రెవెన్యూ వ్యవస్థనే నిర్వీర్యం అయ్యిందని ఆయన పేర్కొన్నారు. వీఆర్ఏ, వీఆర్ ఓ వ్యవస్థలను తీసేయడం వల్ల గ్రామ స్థాయిలో పోలీసు వ్యవస్థ లేకుండా పోయిందని, ఫలితంగా లగచర్ల వంటి ఘటనలు జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. మళ్లీ వీఆర్ఏ, వీఆర్వో వ్యవ స్థను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం స్వాగతించాల్సిన విషయమని అన్నారు. గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను పునర్మించాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి లచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికో రెవెన్యూ అధికారిని





ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రెవెన్యూసమస్యలుపరిష్కారమయ్యే వ్యవస్థను, అప్పీల్ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆహ్వానించాల్సిన అంశమని పేర్కొన్నారు. కొత్త ఆర్వోఆర్ చట్టం అమలు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామని అన్నారు.

**అన్నిస్థాయిల ఉద్యోగులతో రెవెన్యూ టీజీఆర్ఎస్ఏ**
తెలంగాణ ఉద్యమ సమయంలో రెవెన్యూ ఉద్యోగులను భాగం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ)ను ఏర్పాటు చేశామని లచ్చిరెడ్డి తెలిపారు. రెవెన్యూ శాఖలోని ఆఫీస్ సబార్డినేట్ నుంచి డిప్యూటీ తహశీల్దార్ వరకు అన్ని స్థాయిల ఉద్యోగులకు ఈ సంఘం ప్రాతినిథ్యం వహిస్తుందని ఆయన చెప్పారు. రెవెన్యూ ఉద్యోగులను ఐక్యం చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేసే వేదికగా టీజీఆర్ఎస్ఏ పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సంఘం నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యం : బాణాల రాంరెడ్డి**
గతంలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు టీజీఆర్ఎస్ఏ నూతన అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సంఖ్య తగ్గి, పనిభారం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. గ్రామ,మండల,డివిజన్ స్థాయిలో పరిష్కరించాల్సిన రెవెన్యూ సమస్యల్ని గత ప్రభుత్వం రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిందని పేర్కొన్నారు. గ్రామస్థాయి రెవెన్యూ అధికారి లేకపోవడం వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే వారు లేరని అన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ప్రజలకు రెవెన్యూ శాఖను చేరువ చేస్తూ కొత్త రెవెన్యూ చట్టం చేస్తున్నదని అన్నారు. ఈ చట్టాన్ని టీజీఆర్ఎస్ఏ స్వాగతిస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ ఉద్యోగుల



సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీజీఆర్ఎస్ఏ పని చేయనున్నట్టు తెలిపారు. ఆఫీస్ సబార్డినేట్ నుంచి డిప్యూటీ తహశీల్దార్ వరకు అన్ని స్థాయిల రెవెన్యూఉద్యోగుల సమస్య ల పరిష్కారానికి తమ సంఘం పని చేస్తుందని ఆయన తెలిపారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేలా చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, సెక్రటరీ జనరల్ ఫూల్ సింగ్ చౌహాన్,మహిళా అధ్యక్షురాలు రాధ,కోశాధికారి శ్రీనివాస్ శంకర్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీ ఎన్నిక**
టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర నూతన కమిటీ ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బిక్షం, కోశాధికారిగా మల్లేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సుజాత చౌహాన్ ఎన్నికయ్యారు.

# ఎర్రగొండపాలెంలో సోనియా జన్మదిన వేడుకలు

- గాంధీల గొప్పదనం గాడిదలకు ఏం తెలుసు : దుగ్గెంపూడి బాలక్రిష్ణారెడ్డి
- కంప్యూటర్ను పరిచయం చేసింది రాజీవ్ గాంధీ : షేక్ అబ్దుల్ ఖలీల్
- పదవి,ప్రాణ త్యాగమంటే గాంధీ కుటుంబమే నిదర్శనం : షేక్ ఖాసీంసా
- మహిళా రిజర్వేషన్ల ఘనత రాజీవ్ గాంధీదే : పోలు మరియమ్మ
- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త:**
రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు మరింత బలం చేకూర్చాలని నేతలు కోరుకున్నారు. జై కాంగ్రెస్..జై సోనియా గాంధీ అంటూ నినాదాలు చేశారు. వివరాల్లోకెళ్తే ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కన్వీనర్ " షేక్ ఖాసింసా " నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి "దుగ్గెంపూడి. బాలకృష్ణారెడ్డి"మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి " షేక్ అబ్దుల్ ఖలీల్ "లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి "దుగ్గెంపూడి బాలక్రిష్ణారెడ్డి" మాట్లాడుతూ గాంధీల గొప్పదనం గురించి ఈ గాడిదలకు ఏం తెలుసు..?అంటూ వైకాపా నేతల పై ఆయన ధ్వజమెత్తారు. ప్రాణ త్యాగం,పదవుల త్యాగమంటే గాంధీ కుటుంబానిదేనని ఆయన పేర్కొన్నారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి "షేక్ అబ్దుల్ ఖలీల్ " మాట్లాడుతూ కంప్యూటర్‌ను ఈ దేశానికి పరిచయం చేసిందే రాజీవ్‌గాంధీ అంటూ ఆయన కొనియాడారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ " షేక్ ఖాసింసా " మాట్లాడుతూ పదవి,ప్రాణ త్యాగమంటే,స్వాతంత్ర్య పోరాటమంటే గాంధీ కుటుంబాన్నే ఈ దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ





మహిళా నాయకురాలు "పోలు మరియమ్మ" మాట్లాడుతూ దేశ పాలకులు కొందరు నేటికీ "గాంధీలది కుటుంబ పాలన అంటున్నారు. కార్యకర్తలారా ఆ సన్నాసులకు చెప్పండి.. రాజీవ్‌గాంధీ చనిపోయిన తర్వాత దాదాపు 15 ఏళ్లు మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. సోనియాగాంధీ ఏ పదవీ తీసుకోలేదు. 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నా..సోనియా,రాహుల్ ,ప్రియాంక గానీ ఏ పదవులూ తీసుకోలేదన్నా చరిత్రను నేటి పాలకులు తెలుసుకోని మాట్లాడితే మంచిదంటూ హితువు పలికారు. అంతేకాకుండా ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి,దళిత,గిరిజన జాతులను ఆదుకున్నారు. మూలమైన మార్పులు రావాలని భావించి ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించింది రాజీవ్ కాదా..? అని ఈ సన్నాసులు,సోయి లేనోళ్లను అడగదల్చుకున్నానంటూ ఆమె మండి పడ్డారు. ఢిల్లీ నుంచి గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులు వెళ్లేలా రాజ్యాంగ సవరణలు చేసింది రాజీవ్ కాదా..?మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఆయనది కాదా..? అంటూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలకు నేరుగా ఆమె సవాల్ విసిరారు. ఈ కార్యక్రమానికి మండల కిసాన్ సెల్ నాయకులు గోగంటి ప్రభాకరరెడ్డి,మేంద్రగుత్తి. శకుంతల,పోలా అమల,గార్లపాటి తిరుమలయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మౌలాలి,గార్లపాటి ఏసు మరియమ్మ,షేక్ జుబేర్ ,షేక్ నాయబ్ రసూల్ ,పోలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మండిపడుతున్న చీకటి సూర్యులు

- దిగజారిన యూనియన్ నేతలు
- కాళ్ల మొక్కుతామన్న కనికరించని అధికారులు
- గనులపై మాజీ మావోయిస్టుల సంచారం
- అధికారులు, నేతలపై దాడులు చేసే మాటలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా మందమర్రి అంటే కోల్ బెల్ట్ లో మాత్రమే కాదు కోల్ ఇండియా స్థాయిలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. అదే మందమర్రి గనులలో పనులు చేసిన కార్మికులు ఉద్యమాలు చేసి హక్కులు సాధించి పెట్టిన వారు కొందరు ఉంటే మరికొందరు హక్కుల కోసం అమరత్వం పొందిన వారు లేకపోలేదు అనేది సింగరేణిలో ఓ ఘనమైన చరిత్ర. అలాంటి చరిత్ర కలిగిన మందమర్రి కేకే5 గని ప్రస్తుతం గత కొంతకాలంగా కొందరు అధికారుల బాధ్యతరాహిత్యంతో మందు, విందు, వినోదాలు, నజరానాలకు లొంగి బాధ్యతలు మారువడం, గని పై కొందరు విచ్చలవిడిగా నడుచుకోవడంతో కొందరు కార్మికులు అధిక పని భారాన్నికి గురవుతున్నట్లు బహిరంగంగా కనిపిస్తుంది. గనిలో విధులు నిర్వహిస్తున్న యువ కార్మికులు నీలగిరి వార్తతో మాట్లాడుతూ తమ బాధలను, వారు ఎదురుకుంటున్న వేధింపులను వివరించారు. వారి మాటల్లో తల్లిదండ్రులు అనారోగ్యానికి గురై లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మెడికల్ అన్ ఫిట్ ద్వారా ఉద్యోగంలోకి వచ్చినట్లు ఉన్నత చదువులు చదివిన చదువులకు తగినట్లు విధులు దక్కకపోయిన సంతోషంగా తమకు కేటాయించిన





గని వెలుపల విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్య లేదా వ్యక్తిగత సమస్యలతో సర్ఫేస్ విధుల కోసం గని అధికారుల వద్దకు వెళితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు అదే సమయంలో యూనియన్ ప్రతినిధులకు మాత్రం స్వాగతం పలుకుతూ వారు చెప్పిన పనులు అధికారులు తూచతప్పకుండా చేయడం అధికార దుర్వినియోగం తప్ప మరొకటి కాదని అన్నారు. కార్మికులకు అండగా ఉంటామని చెప్పిన కొన్ని కార్మిక యూనియన్ సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కార్మికులను వెట్టిచాకిరికి గురి చేయడంలో ముందు వరుసలో ఉన్నాయని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన సందర్భంలో తమ యూనియన్ లో చేరితే తప్ప తమ సమస్యలు పరిష్కారం కావని సంఘాలు చెప్పినట్లు తెలిపారు. యూనియన్ లకు సంబంధించిన వారు భూగర్భంలో అత్యవసరమైన పనులు చేయాల్సిన వారు అండర్ గ్రౌండ్ లో దిగకుండా వారి స్థానంలో వేరొకరితో పనులు చూపిస్తూ గని పై కాలక్షేపం చేయడం కనిపిస్తుందని అన్నారు. విలేకరిగా చెలామణి అవుతున్న వ్యక్తి అధికారులు జన్మదినం సందర్భంగా కేకులు తేవాలని యువ కార్మికుడికి హుకుం జారీ చేసినట్లు విలేకరి మాట విననిపక్షంలో సదురు కార్మికుడిని హెచ్చరించినట్లు యువ కార్మికులు తెలిపారు. గుర్తింపు దక్కని ఓ యూనియన్ నేతకు గత మూడు నెలలుగా కేవలం రాత్రి డ్యూటీలు మాత్రమే కేటాయింపు చేయడం అదనంగా మరో వ్యక్తిని తోడు ఇవ్వడం విడురంగా ఉందని అన్నారు. బాధ్యత గల అధికారులు కేవలం యూనియన్ నేతలకు, విలేకరులకు, డబ్బులు పెరు పలుకుబడి ఉన్న వారి పట్ల ఒకలా తలవంచి చెప్పిన పని చేస్తున్న సామాన్య కార్మికుల పట్ల మరోలా వ్యవహరిస్తున్న తీరుతో వారిలో అగ్రహజ్వాలలకు ఆద్యం పోసినట్లైంది. ఇప్పటికే గైర్హాజరైనా కార్మికులు, విధులు నిర్లక్ష్యం చేస్తున్న కార్మికుల కారణంగా తమ పై పని భారం పెరుగుతుందని అన్నారు. బాధ్యత లేని అధికారులకు తమ బాధ్యతలు గుర్తు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు తెలపగా రగిలిపోతున్నా యువ కార్మికులు ఏదైనా దాడులకు పాల్పడే అవకాశాలు అక్కడ లేకపోలేదు అన్నట్లుగా కనిపిస్తుంది. మరోవైపు ఇలాంటి అగ్రహజ్వాలల ఘటనలు పునరావృతం అవుతున్న క్రమంలోనే గనులపై మాజీ మావోయిస్టులు గత రెండు నెలలుగా సంచరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏరియా జిఎం కార్పోరేట్ అధికారులు జోక్యం చేసుకుంటే గని పై సమస్యలు వివరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు యువ కార్మికులు తెలిపారు. వేచిచూద్దాం బాధ్యతగల ఉన్నత స్థాయి అధికారులు బాధ్యత తీసుకుంటారో లేదో...

# సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. పదోవ తేదీ నుండి పదిహేడువ తేదీ వరకు జరుగనున్న మల్టీ డిపార్ట్ మెంట్ సమావేశాలకు సంబంధిత అధికారులతో సమీక్షా జరిపారు. 2023-24 సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలు అలాగే 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, సెప్టెంబర్ వరకు సాధించిన వివరాలు. భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉద్యోగుల అటెండెన్స్ సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల పై సమీక్ష జరిపారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు ముసు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు చేస్తూ తదితర అంశాల పై చర్చించనున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ





కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సుదర్శన్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీజీఎం.ఐ.ఈ.డి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్, గని అధికారులు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

మొదటిపేజీ తరువాయి..

నామినేషన్ కు తుదిగడువు రేపటితో ముగియనుంది. కూటమి తరపున రేపు ముగ్గురు నేతల నామి నేషన్ వేయనున్నారు. అందులో బీజేపీ నుంచిఆర్‌కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేస్తారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి విజయ వాడ బయల్దేరారు ఆర్. కృష్ణయ్య. రేపు ఉదయం 11 గంటలకు ఆర్ కృష్ణ య్య, బీద మస్తాన్‌రావు నామినేషన్ వేయను న్నారు. అటు కూటమి తరపున మూడో అభ్యర్థి విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. సానా సతీష్‌తో పాటు పలువురి పేర్లు పరిశీలినలో ఉన్నట్టు తెలుస్తోంది. సానా సతీష్ విషయంలో కూటమి పార్టీల ఏకాభి ప్రాయ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబును ఆశావ హులు కలుస్తుండటం గమనార్హం.

## మీ ప్రసంగంలో వీరోచిత కేసీఆర్ పోరాట ప్రస్తావన ఏది?

మొదటిపేజీ తరువాయి..

ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం,మీ సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్నది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండి పడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో నేడు ట్వీట్ చేసారు. మీరు ఈ రోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్ ను తప్పుల్లేకుండా చదివిందని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. సూటిగా చెప్పండి. నవంబర్ 29న కేసీఆర్ గారు ప్రాణ త్యాగానికి సిద్ధం కాకపోతే.. డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండేనా.? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు ఈ రోజు సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! ఏ మొఖం పెట్టుకోని రావాలె తెలంగాణ ప్రజలు? మీకు అదానీ-అమ్దానీలే ముఖ్యం. తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని విమర్శించారు. ప్రస్తుతం ఆయన ట్వీట్ వైరల్ అవుతుంది.



# భయం గుప్పిట్లో మన్యం

మొదటిపేజీ తరువాయి..

రోజున బంద్‌కు పిలుపు ఇచ్చారు. వారోత్సవాల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జీడిపల్లిలో సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌పై రెండు సార్లు దాడులకు మావోయిస్టులు పాల్పడిన సంగతి తెలిసిందే! దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో? అని మన్యం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు బంద్ ప్రశాంతంగా జరుగుతోంది.

**మూతపడిన దుకాణాలు..**
ములుగు జిల్లా పరిధి లోని వాజేడు, వెంకటాపురం మంగపేట, ఏటూరు నాగారాం, కన్నయ్యగూడ మండల కేంద్రాల్లో బంద్ ప్రభావం కనిపించింది. దాదాపు అన్ని దుకాణాలు మూసివేశారు. ఒక్క మందుల దుకాణాలు తప్ప మిగిలిన అన్ని వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులతో పాటు ఆటోలు కూడా నిలిచిపోయాయి.

**మన్యంలో హై అలర్ట్..**
ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమై సరిహద్దు ప్రాంతాల్లో రహదారులపై పోలీసు బలగాలను మోహరించారు. రాకపోకలు చేసే ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. అలాగే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్న నేపథ్యం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలాల నుంచి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు. మూడు రోజులు గా కూంబింగ్ కూడా విస్తృతంగా చేపట్టారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 10-12-2024





## ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలిన టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు

**షేక్ సమ్మద్ బాషా టిడిపి పార్టీ ఒంగోలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 8.

డిసెంబర్ నెల 9వ తేదీన సోమవారము విజయ వాడ ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలాన్ మస్తాన్ అహ్మద్ ప్రమాణ స్వీకారం చేయనున్నారని, జిల్లా ముస్లిం తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటుమైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ సమ్మద్ బాషా ఆధ్వర్యంలో సోమవారం తరలి వెళ్లారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి పరిధిలోని ముస్లిం మైనార్టీ అన్ని అనుబంధ కమిటీలతో సభ్యులుగా ఉన్న వారందరూ ప్రమాణ స్వీకారానికి పెద్ద దోర్నాల మండలం నుండి తదితర గ్రామాల నుండి ముస్లిం మైనార్టీ నాయకులు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో, షేక్.మంజు, షేక్ సత్తార్, పఠాన్ సత్తార్, హాజీ మొగల్ రఫీ, డీదర్ గయా షేక్ మౌలాలి, షేక్ దావూద్, పటాన్ యున్ సుభానీ, షేక్ జుబేర్. తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 9.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం,మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ గుమ్మ. పద్మజా అధ్యక్షతన జరుగునని ఎంపీడీవో నాసర్ రెడ్డి, సోమవారం ప్రకటన తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థను. అందరూ హాజరుకావాలని ఎంపీడీవో నాసర్ రెడ్డి కోరారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబం పైన దాడి చేసిన టీడీపీ కార్యకర్త దాడి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (9 డిసెంబర్)

విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు"ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు గవర్నమెంట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించారు,వైసీపీ కార్యకర్తపై దాడి చేసిన టీడీపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు,ఇలాంటి దాడులు చేస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై మధిర టౌన్ పోలీసుల దాడి

**6330/- రూపాయలు, 5 ద్విచక్ర వాహనాలు, 10 సెల్ ఫోన్స్ స్వాధీనం.**



మధిర, నీలగిరి వార్త

పేకాట స్థావరంపై మధిర టౌన్ ఎస్సై ఎన్ సంధ్య సారధ్యంలో టౌన్ పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసిన ఘటన మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్ సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. మధిర పరిధిలోని ఇల్లూరు గ్రామ శివారులో సుబాబుల తోటలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి6330/- రూపాయల నగదు 10 మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోనివారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 8712659159 కు సమాచారం అందించాలని కోరారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (9 డిసెంబర్)



ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యల్లప్ప, శివకృష్ణ ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వము ఇంజనీరింగ్ వర్కర్స్ ద ఆఫీస్ వర్కర్స్‌కు గత ప్రభుత్వం ఇచ్చినటువంటి మినిట్స్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం ప్రతి కార్మికునికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆక్యూపెన్సి పెంచాలని సరెండర్ లీవులు ఇవ్వాలని ఎమ్మిగనూరు మున్సిపల్ పరిధిలో పనిచేస్తూ మరణించినటువంటి పారిశుధ్య కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యో గ%శీ% ఇవ్వాలని క్లాప్ డ్రైవర్స్ ని విధుల్లోకి తీసుకోవాలని మున్సిపల్ కార్మికులపై వేధింపులు ఆపాలని అదనంగా కార్మికులను తీసుకోవాలని వారన్నారు. ధర్నా అనంతరం మునిసిపల్ మేనేజర్ వరప్రసాద్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులు చిన్న రంగడు,హరిప్రసాద్, ఈరన్న,సోమయ్య, ఎఐటియూసి నాయకులు విజయేంద్ర, కాజా, నరసింహులు, రామంజి, ఖాదర్,సమీర్, మదిలేటి, నరసింహులు, నాగరాజు, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**గాంధీల గొప్పదనం గాడిదలకు ఏం తెలుసు : దుగ్గెంపూడి బాలక్రిష్ణారెడ్డి**

**కంప్యూటర్ను పరిచయం చేసింది రాజీవ్ గాంధీ : షేక్ అబ్దుల్ ఖలీల్**

**పదవి, ప్రాణ త్యాగమంటే గాంధీ కుటుంబమే నిదర్శనం : షేక్ ఖాసింసా**

**మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ : పోలు మరియమ్మ**

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు...**

బ్యూరో ఇంచార్జీ(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు మరింత బలం చేకూర్చాలని నేతలు కోరుకున్నారు.జై కాంగ్రెస్..జై సోనియా గాంధీ అంటూ నినాదాలు చేశారు.వివరాల్లోకెళ్తే ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కన్వీనర్ " షేక్ ఖాసింసా " నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి "దుగ్గెంపూడి.బాలకృష్ణారెడ్డి"మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి " షేక్ అబ్దుల్ ఖలీల్ "లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి "దుగ్గెంపూడి బాలక్రిష్ణారెడ్డి" మాట్లాడుతూ గాంధీల గొప్పదనం గురించి ఈ గాడిదలకు ఏం తెలుసు..?అంటూ వైకాపా నేతల పై ఆయన ధ్వజమెత్తారు.ప్రాణ త్యాగం,పదవుల త్యాగమంటే గాంధీ కుటుంబానిదేనని ఆయన పేర్కొన్నారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి "షేక్ అబ్దుల్ ఖలీల్ " మాట్లాడుతూ కంప్యూటర్‌ను ఈ దేశానికి పరిచయం చేసిందే రాజీవ్‌గాంధీ అంటూ ఆయన కొనియాడారు.అనంతరం మండల పార్టీ కన్వీనర్ " షేక్ ఖాసింసా " మాట్లాడుతూ పదవి ,ప్రాణ త్యాగమంటే,స్వాతంత్ర్య పోరాటమంటే గాంధీ కుటుంబాన్నే ఈ దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు "పోలు మరియమ్మ" మాట్లాడుతూ దేశ పాలకులు కొందరు నేటికీ "గాంధీలది కుటుంబ పాలన అంటున్నారు. కార్యకర్తలారా ఆ సన్నాసులకు చెప్పండి.. రాజీవ్‌గాంధీ చనిపోయిన తర్వాత దాదాపు 15 ఏళ్లు మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.సోనియాగాంధీ ఏ పదవీ తీసుకోలేదు.2004 నుంచి 2014 వరకు కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నా..సోనియా,రాహుల్ ,ప్రియాంక గానీ ఏ పదవులూ తీసుకోలేదన్నా చరిత్రను నేటి పాలకులు తెలుసుకోని మాట్లాడితే మంచిదంటూ హితువు పలికారు. అంతేకాకుండా ఇందిరాగాంధీ,రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి,దళిత,గిరిజన జాతులను ఆదుకున్నారు.

మూలమైన మార్పులు రావాలని భావించి ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించింది రాజీవ్ కాదా..? అని ఈ సన్నాసులు,సోయి లేనోళ్లను అడగదల్చుకున్నానంటూ









ఆమె మండి పడ్డారు.ఢిల్లీ నుంచి గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులు వెళ్లేలా రాజ్యాంగ సవరణలు చేసింది రాజీవ్ కాదా..?మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఆయనది కాదా..? అంటూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలకు నేరుగా ఆమె సవాల్ విసిరారు.ఈ కార్యక్రమానికి మండల కిసాన్ సెల్ నాయకులు గోగంటి ప్రభాకరరెడ్డి,మేంద్రగుత్తి.శకుంతల,పోలా అమల,గార్లపాటి తిరుమలయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మౌలాలి,గార్లపాటి ఏసు మరియమ్మ,షేక్ జుబేర్ ,షేక్ నాయబ్ రసూల్ ,పోలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలి

**- సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలి**

**- టీయూడబ్ల్యుజె (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాంతి మధుగౌడ్**

**- ఇతర యూనియన్ల నుంచి టీయూడబ్ల్యుజె (ఐజేయూ)లో చేరిన 93 మంది జర్నలిస్టులు**

**- విజయవంతమైన టీయూడబ్ల్యూజే ఐజేయూ తాలూకా సమావేశం**

**- ఏకగ్రీవమైన నాగర్ కర్నూల్ తాలూకా కమిటీ ఏకగ్రీవం**

నీలగిరి వార్త నాగర్ కర్నూల్

ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాంతి మధుగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ మీటింగ్ హాల్లో సోమవారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యుజె (ఐజేయూ) తాలూకా సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విలువలతో కూడిన జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజేయూ) ఒక్కటేనన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా యూనియన్ జర్నలిస్టుల పక్షాననే నిలుస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికై సమిష్టి నిర్ణయాలు, ఐక్య కార్యచరణ అమలు చేస్తుందన్నారు. యూనియన్‌లో ప్రాథమిక సభ్యుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు సమాన గౌరవం, సమాన హక్కులు ఉంటాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలైన డబల్ బెడ్ రూం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు అందరికీ అందే విధంగా పారదర్శకంగా యూనియన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లపుడూ జర్నలిస్టుల పక్షమేనన్నారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్ల నుంచి పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ స్పష్టమైన అవగాహనతో కృషి చేస్తున్నారని తెలిపారు. మీడియా అకాడమీ ఛైర్మెన్, రాష్ట్ర అధక్షులు నిత్యం జర్నలిస్టులకు వెన్నంటే ఉంటారన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలి సుదర్శన్ రెడ్డి, రాములు నాయక్ లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. మండల స్థాయి నుంచి యూనియన్ బలోపేతం చేసి యూనియన్ పట్ల జర్నలిస్టుల విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్ కుమార్, కంది కొండ మోహన్, పుట్టపాగ వెంకట స్వామిలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సంక్షేమానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కాపాడే బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, టీయూ డబ్ల్యుజె-143 యూనియన్ ల నుంచి 93 మంది టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, శ్యామ్, జిల్లా నాయకులు కొండకింది మాధవరెడ్డి, పట్టాభి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు కంది కొండ రమేష్, హకీమ్ కిషోర్, పంగిడి చెరువు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, బాలకృష్ణ, రామకృష్ణ, అవుట శ్రీనివాసులు, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీపతి, యూనియన్ సభ్యులు దస్తగిరి, ఎస్ ఎస్ బాబు, సుదర్శన్, పృథ్వీ, కిషోర్, శ్రీధర్, నరేష్, జహీర్,



ముబీన్ ఖాన్, అనీస్ ఖాన్, సహదేవుడు పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా తాలుకా కమిటీ ఎన్నిక**

ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన సీనియర్ నాయకులు బాల స్వామి, శేఖర్, వెంకట్ ల సమక్షంలో నాగర్ కర్నూల్ తాలూకా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ తాలూకా అధ్యక్షులుగా సందు యాదగిరి (జనం సాక్షి బ్యూరో), ప్రాధాన కార్యదర్శిగా సాయిలు సాగర్ (హెచ్‌ఎం టివి) ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి. దర్వేష్ ఖాద్రి (మనం దిన పత్రిక), హౌసింగ్ ఇంచార్జ్ గా సీనియర్ జర్నలిస్టు దినకర్, కోశాధికారిగా అల్లం పల్లి రమేష్ ( జనం సాక్షి), ఉపాధ్యక్షులుగా దిలీప్ (నమస్తే తెలంగాణ, తిమ్మాజిపేట) శ్రీరాములు (సాక్షి, తెలకపల్లి), రాంప్రకాష్ (బిగ్ టీవీ), జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి.నజీర్ అహ్మద్ (రహనుమా-ఎ-దక్కన్ ఉర్దూ డైలీ, స్టాఫ్ రిపోర్టర్), బంగారయ్య (సూర్య దిన పత్రిక , బిజినేపల్లి), నరేందర్ (ఈనాడు, తాడూరు), లీగల్ అడ్వైజర్ గా రాంబాబు (న్యూస్ బూమ్ ఇంగ్లీష్ డైలీ), కార్యవర్గ సభ్యులుగా కొమ్ము మన్యం (సాక్షి తిమ్మాజిపేట), మిద్దె బంగారయ్య (దిశ బిజినపల్లి), భరత్ (రాజ్ న్యూస్), వెంకట్ నారాయణ (దిశ తాడూరు), సాయి (ఆంధ్ర ప్రభ తెలకపల్లి), బైరెడ్డి వెంకట్ రెడ్డి(జనం సాక్షి, నాగర్ కర్నూల్), కావలి కృష్ణ (వాయిస్ ఆఫ్ వర్డ్స్, ఇంగ్లీష్ డైలీ నాగర్ కర్నూల్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర నాయకులు కొత్త కార్యవర్గానికి శుభాకాంకాశాలు తెలిపారు.

# దేవత రూపంలో ఉన్న తెలంగాణ తల్లిపై ఓర్వలేకనే రూపం మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మెదక్ పట్టణ కన్వీనర్ 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 09:

తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది తల్లుల త్యాగాల ప్రతిమనే తెలంగాణ తల్లి మనం నిత్యం కొలిచే శక్తి మాతలకు ప్రతిబింబంగా ఉండే తెలంగాణ తల్లిని మార్చి ఎలాంటి ఆభరణాలు లేకుండా తెలంగాణ తల్లి రూపాన్ని చెయ్యి గుర్తు వచ్చే విధంగా ఉద్యమ తల్లుల త్యాగాలను అవమానించే విధంగా తెలంగాణ తల్లి రూపం చేయడం దురదృష్టకరం అని మెదక్ పట్టణ కన్వీనర్ 5 వ వార్డ్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి రూపం మార్చేయడంపై శ్రద్ధను తెలంగాణ తల్లులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి మహిళకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 పెన్షన్, మహిళా విద్యార్థిలకు ఎలక్ట్రిక్ స్కూటీ,కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ మెదక్ పట్టణ కమిటీ తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# హవేలి ఘనపూర్ మండలంలోని గ్రామాల్లో బిజెపి బూత్ కమిటీల ఏర్పాటు

### మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 09:

హవేలీ ఘనపూర్ మండలం లోని కొన్ని గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఇన్చార్జి వెలుముల సిద్ధిరాములు సహా ఇంచార్జి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ రావడం జరిగింది.వీరి సమక్షంలో వాడి బూత్ అధ్యక్షునిగా ఇమ్మడి కిష్టయ్య, తొగిట భూత్ అధ్యక్షులుగా వల్లకాటి యాదగిరి,సత్యనారాయణ, మద్దులువాయి, ముత్తాయికోట భూత్ అధ్యక్షులుగా సత్యనారాయణ,శ్రీకాంత్, తిమ్మాయిపల్లి బూత్ అధ్యక్షునిగా బొబ్బసాని రాజు, స్కూల్ తండా బూత్ అధ్యక్షుడిగా సుభాష్ నాయక్, లను నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హవేలీఘనపూర్ సీనియర్ నాయకులు శ్రీపాల్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రూపేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్యాంసుందర్,మండల కార్యదర్శి సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామ స్వరాలతో మారుమోగిన మహా పడిపూజ

### తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని లక్ష్మారెడ్డి గార్డెన్ లో తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. సామ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామ సంస్కరణాలతో మారుమోగిన మహా పడిపూజ 18 మెట్ల మహా పడిపూజ నిర్వహించారు స్వాములకు గురుస్వాముల మంత్రదండం నారికేళం అందించే సన్మానించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఘంటసాములు కన్యస్వాములు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మండలంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- 60 ఏళ్ల ఆకాంక్ష నెరవేర్చిన సోనియాగాంధీ
- తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కృషిచేసిన వ్యక్తురాలు సోనియా గాంధీ
- మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఇచ్చిన ప్రతి హామీలు అమలు చేస్తూ చూపుతాం..
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారము తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి సోనియా గాంధీ అని అన్నారు పక్క రాష్ట్రాల్లో అధికారం కోసం పాకులాడకుండా తెలంగాణ ఉద్యమంలో ఉన్నటువంటి న్యాయబద్ధమైన విషయాన్ని గ్రహించి తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులవుతున్న విద్యార్థుల యొక్క మరణాలను చూసి చెలిన్చి స్వరాష్ట్రఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి సోనియా గాంధీ అని అన్నారు అలాంటి ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని పట్టుకుని 9 సంవత్సరాలు పదవి వ్యామోహంతో అనుభవించినటువంటి బిఆర్ఎస్ అగ్ర నాయకత్వము ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం వారి విజ్ఞప్తికే అన్నారు ఏర్పడిన తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యము సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రతి నిరుపేద కుటుంబానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని లక్ష్యంతో 10 లక్షల రూపాయల తో ప్రతి కార్పొరేట్‌లో వైద్య సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుంది మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు తో పాటుగా ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను కాం గ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నది అని అన్నారు ప్రతి నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ 180 కోట్లతో ఎలాంటి కులము మతము అనే భేదం లేకుండా నాణ్యమైన ఇంటర్నేషనల్ స్థాయిలో ఇంగ్లీష్ విద్య అందించాలనయే లక్ష్యంతో ముందుకు పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తో సుఖినే సంతాజీ తో పాటు ముప్పు మహేందర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ స్వరూప యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బోల్లెపోగు రమేష్ పాక రమేష్ ఇంద్రానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ కడారి సురేందర్ జగన్ అంబాల యువరాజ్ సాతూరి ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు శనగరపు సాహు మరియు దండేపల్లి గ్రామం నుంచి యూత్ కాంగ్రెస్ లక్కీ రాజు రవికుమార్ అనిల్ సాయికుమార్ సంతోష్ లెనిన్ మరియు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఎలక్షన్స్‌లో ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టుని సరి చెయ్యండి

### ప్రజావాణిలో డిసికి వినతి పత్రం సమర్పించిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు

### చనిపోయిన వారికి ఓట్లు.. బ్రతికున్న వారి ఓట్లు గల్లంతు

### మల్కాజిగిరిలో 25 ఏళ్లు దాటిన ఎంతో మంది యువతీ యువకులకు ఇంకా ఓటు హక్కు లేదు : కుమ్మరి రాజు




మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజిగిరి నియోజకవర్గంకి చెందిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, సోమవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టు ని సరి చేయండి అంటూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి రాజు, డిసి గోధుమల రాజుకి ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్ట్ బాగోతం వివరించడం జరిగింది. జిహెచ్ఎంసి ఎలక్షన్స్ నుండి మొదలుకొని, ఎమ్మెల్యే సాధారణ ఎలక్షన్స్ , ఎంపీ ఎలక్షన్స్ లో ప్రతిసారి ఒకే రకమైన ఓటర్ లిస్టు ని ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెట్టడాన్ని కుమ్మరి రాజు తప్పు పట్టారు. మల్కాజిగిరిలో స్థానికంగా నివసిస్తున్న ఎంతోమంది ఓట్లు గల్లంతయాయని, మరికొంతమందికి అల్వాల్ ఇతర ప్రాంతాల్లో ఓట్లు కేటాయించడం, అదేవిధంగా ఐదు, పది సంవత్సరాల కిందట చనిపోయిన వ్యక్తులకు పదేపదే ఓటర్ లిస్టులో ఓట్లు రావడం చూస్తుంటే ప్రతి ఏటా జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్షన్ కమిషన్ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే అంతా ఉత్తదేనా అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో 25 సంవత్సరాల వయసు దాటిన ఎంతోమంది యువతి యువకులు ఇంకా ఓటు నమోదు చేసుకోలేదని, అలాంటి వారికి అవగాహన కల్పించి ఓటు నమోదు చేసుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను కార్యాలయంలో జరుపుకోవడం జరిగిందని పేర్కొన్నారు అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు వారు మనోభావాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం రావడానికి తనవంతు కృషి చేయడానికి మూల కర్తని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వానికి మొట్టమొదటిసారిగా తీర్మానం చేసి పార్లమెం ట్ పంపిన మహోన్నతమైన వ్యక్తి సోనియమ్మ అని అన్నారు. ఆమె ఆదేశాలతోనే మీరు తెలంగాణ రావ డం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మమ్మద్ ఇక్బాల్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ మండల ఉపాధ్యక్షులు సామ సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ ఎస్టి సెల్ అధ్యక్షులు అనిల్ రాథోడ్ నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటేష్, తిమ్మారెడ్డిపల్లి మల్లేష్, కుమ్మరిగూడ మాజీ ఉప సర్పంచ్ న్యాయవాది గోపాలకృష్ణ మేనేపల్లి కలాన్ నాయకులు, సంగమేశ్వర్, సురేష్ గౌడ్ యాపురం అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమం

### 31వ వార్డు, యల్లమ్మబీడు కాలనీ నుండి వచ్చిన సమస్యలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (9 డిసెంబర్)

వార్డులో అధికారులతో కలిసి పర్యటిస్త అక్కడి రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి లైట్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునిసిపల్ కమిషనర్ మరియు అధికారులు, ఎలక్ట్రికల్ ఏఈ, వార్డు నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అగ్రనేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు ను పురస్కరించుకొని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు , అర్ధ సుధాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బిల్లపాటి. రాజశేఖర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామ రామచంద్రారెడ్డి ,ముత్తర్ షరీఫ్, జై దు పల్లి మురళి ,పెండ్యాల అనంతయ్య , రెడ్యా నాయక్ , గోవర్ధన్ రెడ్డి ,జగ్గారి వెంకట్ రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, శ్రీనివాస్ ముదిరాజ్ , సర్ప రాజ్, హాజీ , చింత కింది జగన్ , మల్లేశం ,కావలి వసంత్ కుమార్ , మల్లేష్ గౌడ్,నర్సింలు, సీనియర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి పిల్లల్ని ఆటోలో కుక్కి.. వెనకాల వేలాడదీసి ఇంటికి పంపిన ఉపాధ్యాయులు...!

- బడిపంతుల్ల నిర్వాకంపై సర్వత్రా విమర్శలు...!
- చర్యలు తీసుకోవాలంటున్న పలువురు



నీలగిరి వార్తా
వికారాబాద్ జిల్లా
ప్రతినిధి

అక్కడక్కడా నిబంధనలు పాటించని పలువురు ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం చూస్తుంటాం కానీ...విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులే పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ముందు సోమవారం కంటపడింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నవాబ్ పేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సోమవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ ఆటల కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థులను తీసుకోని ఉపాధ్యాయులు వచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్న కానీ తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాదమని తెలిసిన కూడా ఒకే ఆటోలో పరిమితికి మించి సుమారు (17) మంది విద్యార్థులను దగ్గరుండి ఎక్కించి ఇంటికి ఉపాధ్యాయులు ప్రభు,విజయ్ కుమార్ పంపించారు. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే..బాధ్యత ఎవ్వరు వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



**ఇంతకీ వీళ్ళు బడి పంతుల్లేనా..?**

పరిజ్ఞానవంతమైన ఉపాధ్యాయులే పుష్పక విమానంలో ఎక్కించినట్లు పరిమితికి మించి ఓ ఆటోలో విద్యార్థులను ఎక్కించి ఇంటికి పంపించారు. బ్రతుకుతెరువు కోసం ఆటో నడుపుకొని జీవించే ఆటో డ్రైవర్ ఇలా చేస్తే పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుంటే విమర్శించే ఉపాధ్యాయులే,అది ప్రమాదం అని తెలిసి కూడా కనీసం విద్యార్థులకు భద్రత ఉందా లేదా అని ఆలోచించకుండా సుమారు 17 మంది విద్యార్థులను ఒకే ఆటోలో ఎక్కించి, వెనకాల వేలాడించి వారింటికి పంపే ప్రయత్నం చేశారు. ఈ ఆటోలో ఇలా వేలాడుతూ ఇంటికి వెళ్తున్న విద్యార్థులను చూసిన వాహనదారులు,పరిసర ప్రాంతం వాళ్లు ఉపాధ్యాయులపై విమర్శలు చేశారు. మీరే ఇలా చేస్తే ఎలా అన్నట్లు వారిపై మండిపడుటున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడి ఇలా భద్రత లేకుండా, ఉపాధ్యాయులను ఆటోలో కుక్కిన ఉపాధ్యా యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ తో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన రోడ్డు... పట్టించుకోని అధికారులు



హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 9 ):

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధిలోని కల్వంచ ,శాంతి నగర్‌లో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ధ్వంసమైన రోడ్లకు మరమత్తులు చేయ కుండా వదిలివేయడంతో కంకరతేలి ప్రమాదకరంగా మారుతున్నాయని హహన దారులు, పాదచారులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 10వ,వార్డు శాంతి నగర్ రోడ్డు నెంబర్ 8లో రహదారి నడిరోడ్డు మధ్యలో కుంగిపోయింది. పెద్ద గొయ్యి ఏర్పడింది. గత రెండు నెలల తరబడి అలాగే ఉన్న మరమ్మత్తులు దేవుడెరుగు, ప్రమా దకర సూచికలైనా ఏర్పాటు చేయకపోవడంతో అధికారులపై, స్థానిక ప్రజాప్రతినిధులపై కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డు కు మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పర్యావరణం కోసం పాటుపడాలి

### పాఠశాలలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు



డిండి దేవరకొండ నీలగిరి వార్త

పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు కంకణ బద్దులు కావాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు డిండి మండలంలోని తవకలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఎం జె ఎఫ్ లయన్ మదన్మోహన్ రేపాల ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ పగిడిమర్రి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి రాజేందర్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి సోమవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి కాలుష్యాన్ని దూరం చేయాలని నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విధిగా ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మంత్రి సీట్లో కూర్చుని నిరసన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రొటోకాల్ ఉల్లంఘనలపై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు సీట్లో కూర్చుని నిరసన తెలిపారు. మంత్రి సీట్లో ఎమ్మెల్యే కూర్చోవడంపై అభ్యంతరాలు రావడంతో ఎమ్మెల్యే తనదైన శైలిలో స్పందించారు. కాసేపు మంత్రి సీట్లో కూర్చుంటేనే ప్రొటోకాల్ సమస్య వస్తుందని చెప్పారని.. తన నియోజకవర్గంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగితే ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. 8 నెలల క్రితం కలెక్టర్, ఇన్ ఛార్జి మంత్రి తీరుపై ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేసినా ఇప్పటికీ స్పందన లేదన్నారు. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చ జరగాలని పట్టుబట్టారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, భీమ్ భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



మొయినాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా ఏఐసిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీం భరత్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య , రంగారెడ్డి జిల్లా సెక్రటరీ పుష్పమ్మ , ఏ బ్లాక్ అధ్యక్షురాలు అనితా సురేందర్ రెడ్డి ,బి బ్లాక్. అధ్యక్షురాలు రమ్య రెడ్డి .మొయినాబాద్ అధ్యక్షురాలు కావ్య హరిందర్ రెడ్డి ,శంకర్పల్లి అధ్యక్షురాలు నాగమణి ,నవాబాపేట్ అధ్యక్షురాలు ప్రభావతి ,శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షురాలు అమృత , వైస్ చైర్మన్ పుష్పమ్మ, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహిపాల్ యాదవ్ యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దయానంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ , నవాబు పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ ,మొయినాబాద్ మండల ప్రెసిడెంట్ నిర్దుల విఘ్నేశ్వర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, షాబాద్ ప్రెసిడెంట్ సురేందర్, శంకర్పల్లి ప్రెసిడెంట్ బొల్లారం ప్రశాంత్ రెడ్డి, , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్, నరేష్, మసూద్, సాయి, బుజంగం, అద్నాన్, నవీన్, సురేష్, రాకేష్, నర్సింలు మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన "సోనియా గాంధీ"కి జన్మదిన శుభాకాంక్షలు: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



సోనియా గాంధీ జన్మదినం ను పురస్కరించుకుని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలోని ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో " డాక్ ఆన్లైన్ " వారు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ను ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి, తగిన సేవలు అందించాలని హెల్త్ క్యాంపు నిర్వాహకులకు సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్యసేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్యసేవలు అందించడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం. సి ఛైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, స్కూల్ హెచ్ఎం పాండు రంగ రెడ్డి, దేవదాస్, ఆశ్రఫ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, జయకృష్ణ, సుధారాణి, కుమారి, డాక్ ఆన్ లైన్ నిర్వాహకులు జనరల్ మేనేజర్ వంశీ, ప్రోగ్రాం మేనేజర్ గౌతమ్ కుమార్, విద్యార్థులు వారి తల్లితండ్రులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ కిట్లు అందచేత



### లయన్స్ క్లబ్ మిత్ర ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేత

### దాత పి ఎం జె లయన్ మదన్మోహన్ రేపాల

### స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



దేవరకొండ నీలగిరి వార్త

క్రీడల ద్వారా మానసిక వికాసంతో పాటు శారీరిక దారుఢ్యం పెంపొందించుకునే అవకాశం ఉంటుందని పీఎం జేఎఫ్ లయన్ మదన్మోహన్ రేపాల అన్నారు. లయన్స్ క్లబ్ చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆర్థిక సహాయంతో స్పోర్ట్స్ కిట్లను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మిత్ర అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణమాచారి మాట్లాడుతూ సేవా గుణం అలవర్చుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలల్లో పదివేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ కిట్లను అందజేయడం గొప్ప విషయం అని తెలిపారు చిన్నతనం నుండి విద్యార్థులలో సామాజిక సేవ గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చందంపేట ఎంఈఓ చందర్ నాయక్, అధ్యక్షుడు కూరేళ్ల కృష్ణమాచారి ,ప్రధాన కార్యదర్శి మాకం మహేష్ డిసి మాదిరెడ్డి, సంధ్యారెడ్డి ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ,అంకం చంద్రమౌళి, ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ,సముద్రాల ప్రభాకర్ , పగిడిమర్రి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ గోవిందు కొండయ్య, లింగంపల్లి మధు, పిడి .వెంకట్, సంధ్యారాణి, ఆర్ వెంకటేశ్వర్లు ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తవకలాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



డిండి దేవరకొండ నీలగిరి వార్త



ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి వెళ్లడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్య నారాయణ అన్నారు. డిండి మండలంలోని తవకలా పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పి ఎం జె ఎఫ్ లయన్ మదన్మోహన్ రేపాల ఆర్థిక సాయంతో సహాయంతో స్పోర్ట్స్ కిట్లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు సంస్కారాన్ని నేర్పిస్తుందని చదువుతో సమాజంలో మార్పును ఏర్పరుచుకోవాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దారుణ్యం పెంపొందించుకోవాలని తెలిపారు. లయన్ పి ఎం జె మదన్మోహన్ రేపాల మాట్లాడుతూ 100 పాఠశాలలలో పదివేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని పాఠశాల విద్యార్థులకు అందించామని వీటిని గ్రామీణ ప్రాంతా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచి పౌరులుగా కీర్తి దిద్దడం కోసం ఉపాధ్యాయుల కృషి ఎనలేని గని ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకొని మేధా సంపత్తిని మంచి విషయాల కోసం వినియోగించాలని ప్రతి విద్యార్థి పేదవాడు కాదని తల్లిదండ్రులు సైతం విద్య లేకున్నా తమ పిల్లలను తీర్చిదిద్దుతున్నారని మనిషిలో పట్టుదల కృషి ఆత్మవిశ్వాసం ఉన్నట్లయితే ఉన్నత శిఖరాల వైపు అడుగులు పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ,పగిడిమర్రి శ్రీనివాస్, గడ్డం ప్రదీప్ రెడ్డి, అశోక్ రెడ్డి, పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఉపాధ్యాయులురాజేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు వరం లాటింది



హయత్ నగర్ నీలగిరి (డిసెంబర్ 9):

సిఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలు మెరుగైన వైద్య సేవలు పొందగలుగుతున్నారని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డు లకు చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి,మోతే మణమ్మ రామలింగం,పాశం అర్చన దామోదర్ లు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల జిల్లా కమిటీ ఏర్పాటుకై ప్రకటన



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆద్వర్యం లో తల్లిదండ్రులు వయో వృద్ధుల పోషణ ,సంక్షేమ చట్టం -2007 మరియు రూల్స్ - 2011 ప్రకారం రూల్ 23 ననుసరించి వయో వృద్ధుల జిల్లా కమిటీని ఏర్పాటు చేయుచున్నారని, కావున జిల్లా లో అర్హులైన వయో వృద్ధులు మరియు వయో వృద్ధుల సంక్షేమం కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలు నియమాలను అనుసరించి దరఖాస్తు చేసుకోగలరని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి నర్సింహరావు తెలిపారు.

1) మొదటి కేటగిరీ (3గురు సభ్యులు) : వయో వృద్ధుల సమస్యలు మరియు సేవల కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థ (ప్రభుత్వం గుర్తించిన) లకు సంబంది%శీ%చిన వారు దరఖాస్తు చేసుకోగలరు. అందులో మహిళ అభ్యర్థి %- 01-%ఉండవలయును.

2) రెండవ కేటగిరీ (3గురు సబ్యులు) : వయో వృద్ధుల సమస్యల పైన అవగాహన మరియు సేవ దృక్పధం ఉన్న వారు దరఖాస్తు చేసుకోగలరు. అందులో మహిళ అభ్యర్థి -1 ఉండవలయును.

అర్హులైన వయో వృద్ధులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిసెంబరు నెల 16-12-2024 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత అన్ని ధ్రువపత్రములతో జిల్లా సంక్షేమ శాఖ సూర్యాపేట నందు దరఖాస్తు చేసుకొన్న యెడల అట్టి దరఖాస్తులను పరిశీలించి అర్హతగల వయో వృద్ధుల జిల్లా కమిటీకి ఎంపిక చేయబడునని తెలిపారు. ఇతరా వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సూర్యాపేట,ని ఐడిఓసి సూర్యాపేట రూమ్ నెం:జి1 నందు అన్ని కార్యాలయ పనివేళలో సంప్రదించగలరని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో పొందుర్తి వాసి మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో రాజంపేట మండలం పొందుర్తి గ్రామానికి మహమ్మద్ అరీఫ్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సంఘటనతో పొందుర్తి గ్రామస్తులు ఈ రోజు ఉదయం నేషనల్ హైవేపై ధర్నాకు దిగారు. నేషనల్ హైవే ఉన్న హెచ్.పి. పెట్రోల్ పంప్ ఆనుకొని పొందుర్తి మూల మలుపు రోడ్డుపైన హోటల్ పెట్టారు. ఈ హోటల్ వలన పొందుర్తికి వెళ్లే రోడ్డుపైన వెహికల్ ఆపడంతో గ్రామస్తులకు రావడానికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ హోటల్ హైవే పై ఉండటం గ్రామం నుండి వచ్చిపోయే వెహికల్స్ తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. అలాగే పెట్రోల్ బంక్ ఉండటంతో హైవే పై ఎప్పుడూ భారీ వెహికల్స్ ఆగి ఉండడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. కావున ఈ విషయంలో పోలీసులు కలుగజేసుకొని రోడ్డు పై అక్రమంగా నిర్మించిన హోటల్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ, పెట్రోల్ బంక్ ముందు వెహికల్ ఆగకుండా చూడాలని సోమవారం ఉదయం నేషనల్ హైవే పై మృతుని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ సమాచారం తెలుసుకున్న దేవునిపల్లి ఎస్సై రాజు సంఘటనా స్థలానికి చేరుకొని ధర్నాను హైవే రోడ్డును క్లియర్ చేశారు. వివరాల్లోకి వెళితే పొందుర్తి గ్రామానికి చెందిన మహ్మద్ అరిఫ్ (33) ఆదివారం రాత్రి బైక్ లో పెట్రోల్ పోసుకోవడానికి వెళ్లి కారు ఢీకొట్టడంతో మరణించారు. మృతినికి భార్య ముగ్గురు పిల్లలు కలరు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై రాజు అన్నారు. బాధితులకు న్యాయం చేసేలా చూస్తామని ఎస్సై రాజు తెలిపారు.



నీలగిరి వార్త:

నాగిరెడ్డిపేట్ మండల్ హెడ్క్వార్టర్లు లో సోనియాగాంధీ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్ మండల మైనార్టీ అధ్యక్షులు హిమాం కాంగ్రెస్ మండ పార్టీయూత్ నాయకులు గులాం హుస్సేన్ సురేందర్ గౌడ్ శ్రీరామ్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వర్ డైరెక్టర్ హరిఫ్ ప్రశాంత్ మాజీ సర్పంచ్ ధనుంజయ్ గణేష్ ఫారుక్ సబ్ మసూద్ యు షయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుకలు సంబరాలు చేసుకున్నారు.

# కోదండపురం వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన సాయి సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు సోమవారం రోజున కోదండపురం వాటర్ ప్లాంట్ ను సందర్శించడం జరిగింది. విద్యార్థులలో త్రాగునీటి యొక్క ఆవశ్యకతను వివరించటం కొరకు పాఠశాల యాజమాన్యం వారు ఫీల్డ్ ట్రిప్ చేయించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా విద్యార్థులకు త్రాగునీటి యొక్క ఆవశ్యకత, నీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలపై వివరించారు. అలాగే అక్కంపల్లి రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని ఎలా శుద్ధి చేసి హైదరాబాద్ నగర వాసులకు మరియు మిషన్ భగీరథ త్రాగునీరు ఎలా సప్లై చేస్తారు అనే విషయాన్ని పూర్తిగా వివరించడం జరిగింది. త్రాగిరెడ్డి పై పూర్తి అవగాహన కల్పించినందుకు కొండపురం ప్లాంటు సిబ్బందికి పాఠశాల యాజమాన్యం వారు కృతజ్ఞతలు తెలిపారు. త్రాగునీటిపై ఇంతటి మంచి అవగాహన కల్పించినందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయాలి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
మండలం పరిధిలోని వేపల సింగారం గ్రామంలో సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 30వ తారీఖున ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో స్థానిక %చీ+% కాలేజీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రమును ఇంటింటికి పంచుతూ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు పార్లమెంటులో లోపల, బయట అనేక చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. 1925 డిసెంబర్ 26న పారిశ్రామిక పట్టణమైన కాన్పూర్లో మొదటి మహాసభ జరిగిందని తెలియ చేశారు . భారత దేశ స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర చాలా గొప్పదని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం భారత ప్రజల,కార్మికుల,రైతుల,విద్యార్థులయువకుల, చరిత్రలో అది ఒక్క మైలురాయి. తెలంగాణ విముక్తి కొరకు సాయి ద పోరాటాన్ని పిలిపించింది భారత కమ్యూనిస్టు పార్టీని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలలో అడిగేడుతున్న సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ముడం ధనరాజ్ రెడ్డి, సింగారం గ్రామ శాఖ కార్యదర్శి గుజ్జుల సెంబిరెడ్డి ,భవన నిర్మాణ కార్మిక నాయకుడు కామల్ల ఆనంద్, సీనియర్ నాయకుడు జాన్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు..

# అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

### గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్, రాజీవ్ నగర్ లో 14 వార్డ్ లో నిర్వహించిన చిన్నారులకు రెండు రకాల దుస్తులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో చిన్నారులకూ నాలుగు వేర్వేరు రంగుల్లో దుస్తులను రూపొందించి, ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున అందించనున్నారు. వీటి డిజైన్లను కూడా నిర్ధారించి ఇప్పటికే నమూనాలను అన్ని జిల్లాలకు పంపారు. ప్రస్తుతానికి జిల్లాల వారీగా వస్త్రాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. అంగన్వాడి పిల్లలకు దుస్తులు కుట్టిన పొదుపు సంఘాల మహిళలకే వీటి బాధ్యతలనూ అప్పగించనున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఇంచార్జ్ సిడిపిఓ,రో శిష్మ, సూపర్వైజర్ కవిత,అంగన్వాడి టీచర్,బాలింతలు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
కొండ మల్లేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన టీ పి సి సి సభ్యులు %ౚ% పి ఎ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మరియు కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం (అంబేద్కర్ చౌరస్తా) నందు 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపిం చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు %ౚ్రాూజూ% చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణు ధర్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ గారు ఆనాడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి మరణం తర్వాత చిన్న పిల్లలను వేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశానికి సేవ చేసిన సుస్థిర భారత నిర్మాణానికి పాటు పడుతూ, 60 ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమం నడుస్తుంది అనేకమంది బలిదానాలు అది చూసి భరించలేక పార్లమెంట్లో తెలంగాణ బిల్లును పాస్ చేసి నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను స్వప్నం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో వీరితో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరు యుగేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఎంపిటిసి సైదులు, మాజీ సర్పంచులు రమావత్ రవి నాయక్, గడ్డం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ లు గంధం సురేష్, యేకుల సురేష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్ బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు లాలునాయక్, బక్కులు, సురేష్,సుఖ్య, అజయ్,పాండు నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-
ఏఐసిసి మాజి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని రెండు సార్లు త్యాగం చేశారని, దేశ సమగ్రత, సమైక్యతల కోసం, పార్టీ పటిష్టత కోసం పనిచేశారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో పార్టీ దెబ్బతింటుందని తెలిసి కూడ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణలో అమరుల త్యాగాలకు చలించి పోయిన సోనియా గాంధీ, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, ఆత్మగౌరవ ఉద్యమాన్ని గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రములో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్ లు పోలగాని బాలు గౌడ్,ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, నిఖిల్, రావుల రాంబాబు, గండూరి రమేష్, నాగుల వాసు, ఆలేటిమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ఐ ఎన్ టి యు సి నేతలు



నీలగిరి వార్త, హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నేతలు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ తెలంగాణను ప్రకటించిన అభినవ దేవత సోనియాగాంధీ అని కొనియాడారు.సోనియా గాంధీ నాయకత్వంలో హుజూర్ నగర్ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణకు చేసిన మేలు తెలంగాణ రాష్ట ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి కార్యదర్శి చింతకాయల రాము,చిట్యాల అమర్నాథ్ రెడ్డి, నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్, ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు యాదవ్,హుజూర్ నగర్ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మెళ్ళచెరువు ముక్కంటి,11వ,వార్డు కౌన్సిలర్ ఫ్లో లీడర్ కసాల శ్రావణ్ కుమార్, 24వ,వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య, హుజూర్ నగర్ గ్రంథాలయం మాజీ చైర్మన్ ఇట్టిమల్ల బెంజిమెన్,హుజూర్ నగర్ ఐ ఎన్ టి యు సి ఫ్రూట్ మార్కెట్ యూనియన్ అధ్యక్షుడు మద్యం నాగేందర్,హుజూర్ నగర్ ఐ ఎన్ టి యు సి పెట్టి వెండర్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.కె జాన్ సైదా, హుజూర్ నగర్ మహిళా ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి,మైనార్టీ సెల్ ఎండి మల్సూరుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ వీరారెడ్డి,కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సైదులు నాయక్,హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి వీరబాబు,హుజూర్ నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడపంగు రాము,హుజూర్ నగర్ యూత్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్,హుజూర్ నగర్ పట్టణ ఎస్సీసీఎల్ అధ్యక్షుడు కస్తాల సైదులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి




నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
తెలంగాణా ముఖ్యమంత్రివర్యులు తెలంగాణా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని నిరవధిక సమ్మె నోటీసు కొండమల్లేపల్లి మండల విద్యాశాఖ అధికారి గారికి అందజేశారు. కొండ మల్లేపల్లి మండల పరిధిలోనీ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు రేపటి (తేదీ:10.12.2024) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిరవధిక సమ్మెకు వెళ్తున్న క్రమములో స్థానిక మండల విద్యాధికారి గౌ.రామవత్ నాగేశ్వర్ రావు గారికి కెజిబివి, ఎంఆర్‌సి , ఐఇఆర్‌సి ,కాంప్లెక్స్,ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగుల ఆధ్వర్యములో సమ్మె నోటీసు అందజేయడం జరిగింది, గత సంవత్సరం సెప్టెంబర్-13 2023 నాడు వరంగల్ కేంద్రములో నిరసన దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు దీక్ష శిభిరము వద్దకు వచ్చి మదటు తెలుపుతూ అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎను ముల రేవంత్ రెడ్డి మన కాంగ్రెస్ ప్రభుత్వం రాంగనే రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధికరిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత గౌ.ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 13-2022 నాడు తెలంగాణా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారిచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని రేపటి నుంచి దీక్ష మొదలు పెట్టనున్నారు.ఈ కార్యక్రమములో కెజిబివి ఉపాధ్యాయినీలు గొట్టిముక్కలసుందరి,సుజిత,నస్రీన్,స్వప్న, యం.అర్.సి.దారం శ్రీనివాస్, త్రివేణి, కాంప్లెక్స్ మారం శివ శంకర్, జమీర్ హుస్సేన్, ఆంజనేయులు పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బసన్నపల్లి గ్రామానికి చెందిన ఎస్సీల భూమిని అదే గ్రామానికి చెందిన కాటిపల్లి ఎల్లారెడ్డి,కాటిపల్లివెంకట్ రెడ్డి,హన్మారెడ్డి, కాటిపల్లి లక్మి, రాజంపేట గ్రామ శివారులో గలస సర్వే సర్వేనెంబర్ 577 లో 11 ఎకరాల 4 గుంటల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు .ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం బసన్నపల్లి గ్రామానికి చెందిన వేముల మహేందర్, వేముల గంగారం, వేముల రాజయ్య మాట్లాడుతూ రాజంపేట గ్రామ శివారులో సర్వేనెంబర్ 577లో 11 ఎకరాల 4 గుంటల భూమి 1978,1979 సంవత్సరాల నుండి మా తాత ముత్తాతల పేర్ల పైన ఉండేదని 2014,2015 సంవత్సరంలో మా గ్రామానికి చెందిన కాటిపల్లి ఎల్లారెడ్డి, కాటిపల్లి హన్మరెడ్డి ,లక్ష్మి , వెంకట్ రెడ్డి అక్రమంగా వారి పేర్ల పైన రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇట్టి విషయం పైన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు .పహనిలో వేముల అంటే ఎస్సీల కిందికి వస్తుందని, అది మా గ్రామంలో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. వాళ్లు వారు వేముల కాటిపల్లి వెంకట్ రెడ్డి,హన్మారెడ్డి ,లక్ష్మి ఎల్లారెడ్డి పేర్లతో పహనిలోకి పేరులను మార్చుకొని తర్వాత వారి పైన మొత్తం 11 ఎకరాల 4గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అప్పుడున్న అధికారుల నిర్లక్ష్యంతో డబ్బులకు కక్కుర్తి పడి వారి పైన రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది దయచేసి ఇప్పుడున్న అధికారులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేపించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

# అంబులెన్స్‌ను ప్రారంభించిన నాయకులు





నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:
ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన మోహన్ఇచ్చిన మాట ప్రకారం నాగిరెడ్డిపేటమండల ప్రభుత్వ దావాఖానాకు అంబులెన్స్ సౌకర్యం కల్పించినందున ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ దావాఖానా కు నూతన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో , తాండూరు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి,రామచంద్ర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు దివిటి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మండల మైనార్టీ అధ్యక్షులుఇమామ్ నరసింహారెడ్డి సుధాకర్ ఫారుక్ శ్రీరామ్ గౌడ్ సురేందర్ గౌడ్ ఏం సి డైరెక్టర్లు రవీందర్ రెడ్డి నగేష్ ఆరిఫ్, గోపాల్ షహీద్ మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడుగుల శ్రీనివాస్, ఓబీసీల అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పంపర్ లక్ష్మణ్, కౌన్సిలర్ కన్నయ్య, మాజీ కౌన్సిలర్ మోహన్, బుజ్జి, పంతులు శీను, లక్కబత్తిని గంగాధర్, వైద్య కిషన్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ సోమవారం నిర్వహించినారు. క్రికెట్ లీగ్ గెలుపొందిన వారికి గడ్డం ఇందు ప్రియా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గెలుపోటములు సహజం అన్నారు, క్రికెట్ లీగ్ లో మొదటి విన్నర్గా గెలుపొందిన వారు వాటర్ సెక్షన్ టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు. రన్నర్పుగా శానిటేషన్ టీం కి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మున్సిపల్ ఆఫీస్ దగ్గర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధనకై రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సందర్భంగా సోమవారం రోజున మధ్యాహ్నం 12:30 గ. లకు సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వారందరికీ టైం స్కేల్ ఇవ్వాల్సిందే అని పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు అంభీర్ మనోహర్ రావు అన్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా శ్రమకు దగ్గ వేతనం లేదు, విద్యా శాఖ లో విలీనం చెయ్యాలి, సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వారందరికీ పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా శాఖ అన్ని రకాల మద్దతు ను ఇస్తున్నామని అన్నారు.

# సుదీర్ఘ కాలంగా కొట్లాడుతున్న కేసులో గెలుపొందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**15 ఏండ్లుగా చెన్నమనేని రమేష్ చేస్తున్న మోసాలను బయటపెడ్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**దశాబ్దన్నర కాలంగా చెన్నమనేని రమేష్ ప్రభుత్వాన్ని కోర్టును వేములవాడ ప్రజలను మోసం చేశాడని తెలిపిన ఆది శ్రీనివాస్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చెన్నమనేని రమేష్ కు హైకోర్టులో చుక్కెదురు కోర్టును తప్పుదోవ పట్టించినందుకు వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పై హైకోర్టు ఆగ్రహం చెన్నమనేని రమేష్ పిటీషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు 15 సంవత్సరాల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ సందర్భంగా కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి ఫేక్ డాక్యుమెంట్లు సమర్పించిన రమేష్ 30 లక్షల జరిమానా విధించిన హైకోర్టు ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు చెల్లించాలని హైకోర్టు ఆదేశం 5 లక్షలు హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశం నెల రోజుల్లో చెల్లింపులు పూర్తిచేయాలని చెన్నమనేని రమేష్ కు హైకోర్టు ఆదేశం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్లు రవి కిరణ్ రావు రోహిత్ తదితరులున్నారు.

# కోర్టు ప్రాంగణంలోని అంబేద్కర్ హాల్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కోర్టు ప్రాంగణం లోని అంబేద్కర్ హాలులో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, అనంతరం కోర్టు ముందు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లీగల్ సెల్ ఛైర్మన్ శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ప్రకటించిందనీ అన్నారు.బి ఆర్ ఎస్, పార్టీ మేమేతెలంగాణ తెచ్చామని ప్రగల్ బాలు పలుకు తున్నారని అన్నారు. అనేకమంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో,లీగల్ సెల్ కన్వీనర్ కొక్కొండ రమేష్, గునిగంటిశ్రీనివాస్, ఇజ్జగిరి సురేష్, ఆనంద్ మోహన్ రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధులు తొగరు జగన్మోహనరెడ్డి,లాడే రమేష్, వేముల రమేష్,రవి, జయకర్, సిద్ధం యుగంధర్ పోషిని రవీందర్ ,నీల శ్రీధర్ రావు, ఆడెపు రాజ్ కుమార్ నల్ల మహాత్మా, డయాన్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పరకాల నూతన ఏసీపీ



వరంగల్ క్రైమ్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పరకాల నూతన ఏసీపీ బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబు సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనర్ కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఏసీపీకి సూచించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహ ఏర్పాటుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యం.కె. ముజీబొద్దిన్ ల ఆదేశాల మేరకు సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు భూంరెడ్డి, కౌన్సిలర్లు నజీరోద్దిన్, గెరిగంటి లక్ష్మీనారాయణ, కృష్ణాజీరావు, కాసర్ల స్వామి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు భాను ప్రసాద్, జాగృతి జిల్లా అద్యక్షులు అనంత రాములు సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, మల్లేష్ యాదవ్, సంగి మోహన్, కృష్ణయాదవ్, జెర్సీ నర్సింలు, మాజీద్, నర్సింలు, వేంకటి, రాములు, పిట్ల రాము, రాజు మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్బరీ సాగు వైపు దృష్టి పెట్టాలి

**ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో బిక్కనూరు మండలం జంగంపల్లి రైతు వేదికలో సోమవారం కొత్త రైతులకు మల్బరీ, పట్టుపురుగుల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మల్బరీ సాగు చేస్తే 20 ఏళ్ల వరకు ఆదాయం పొంద వచ్చని తెలిపారు. ప్రతినెల లక్ష ఇరవై వేల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెంట్రల్ సిల్క్ బోర్డు సాంకేతిక అధికారి రాఘవేంద్రరావు మాట్లాడుతూ మల్బరీ సాగులో వంగడాల ప్రాముఖ్యతను తెలిపారు. నాణ్యమైన మల్బరీ ఆకు తయారు చేసే విధానాన్ని వివరించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి జ్యోతి మాట్లాడారు. రైతులు పంటల మార్పిడి పద్ధతిని అవలంబించాలని తెలిపారు. మల్బరీ సాగు పై రైతులు ఆసక్తి పెంచుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సాంకేతిక సహాయకులతో గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీని వినియోగించుకోవాలని కోరారు. మల్బరీ సాగులో అధిక దిగుబల్లి సాధించిన రైతు హర్షాద్ ను ఈ సందర్భంగా శాస్త్రవేత్త సన్మానించారు. సమావేశంలో జిల్లా సెరికల్చర్ అధికారి ఐలయ్య, రాజయ్య, సాంకేతిక సహాయకుడు నాగేందర్ రావు, ఉమ్మడి జిల్లా రైతులు బుచ్చిరెడ్డి, హర్షద్, ఏఈఓ లిఖిల్ రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బీజేపీ నాయకులు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెలను అక్రమంగా తీసుకెళ్ళి గోవధశాలలకు విక్రయిస్తున్న వ్యక్తితో పాటు అతనికి సహకరిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీజేపీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన మదాసీ రాంబాబు అనే వ్యక్తి శ్రీ రాజరాజేశ్వర సొసైటీ పేరుతో దాదాపుగా 60 కోడెలను గోశాల నుండి తీసుకెళ్లి అక్రమంగా గోవధ శాలలకు విక్రయిస్తున్నట్లు స్పష్టమైందని దీనిపై పూర్తి విచారణ జరిపి అతనితో పాటు అతనికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అట్లాగే రాజన్న గోశాలలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అక్కపెల్లి వివేక్ రెడ్డి గుడిసె మనోజ్ రేగుల రాజకుమార్ నామాల శేఖర్ బిల్లా కృష్ణ మైలారం శ్రీనివాస్ జవ్వాజి రాజశేఖర్ రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం నేరెళ్ల సాయి సగ్గు రాహుల్ కోరేపు వెంకటేష్ పాల్గొన్నారు.

# 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కాళేశ్వరం వంశీనాథ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజీపేట 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కాళేశ్వరం వంశీనాథ్ ఎన్నికల లో ఘన విజయం సాధించినాడు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఛైర్మన్, జంగా రాఘవ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాజీపేట 47వ డివిజన్‌కు చెందిన కాళేశ్వరం వంశీనాథ్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కాజీపేట 47వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు ఈ సందర్భంగా వంశి నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల దేశ రాష్ట్ర ప్రజలకి మరియు పార్టీ లో జండా పట్టిన ప్రతి కార్యకర్త లకు గుర్తింపు లభిస్తుంది అని అన్నారు.గత నెల రోజులుగా కొనసాగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందడం చాలా సంతోష%శీ% గా ఉంది అని అన్నారు.గతంలో కూడా వంశీనాథ్ తండ్రి మునినాథ్ కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అని అన్నారు రాజీవ్ గాంధీ హయం నుండి కాంగ్రెస్ నాయకుడిగా పని చేసినారు అలాగే కాంగ్రెస్ అంటే తన తండ్రి కి ఉన్న ఇష్టాన్నే వంశీనాథ్ నీ కూడ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షించేలా చేశాయి అని ఆయన స్ఫూర్తి తోనే కాంగ్రెస్ యూత్ విభాగం లో చురుకైన నాయకుడిగా పని చేస్తున్నాను అని అన్నారు .ఇంతకు ముందు డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా కూడా పనిచేసిన అనుభవం కూడా నా ఎన్నికకు తోడైంది అని అన్నారు. ఈ ఎన్నికల్లో నన్ను ప్రోత్సహించిన జంగా రాఘవరెడ్డి 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు గారికి మరియు అనుబంధ సంఘాల మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు బ్యాలెట్ పద్ధతిలో నాయి బ్రాహ్మణుల అధ్యక్ష ఎన్నికలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో రంగసాయిపేట, శంభునిపేట, ఖిలా వరంగల్, పరిధి అధ్యక్షులు ముల్కనూర్ నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నాగవెల్లి శ్రీనివాస్ పాల్గొని సంఘం గురించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి లో వెుటట్ట వెుందటిసారిగా జరుగుతున్న బ్యాలెట్ తరహా ఎన్నికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో నాయి బ్రాహ్మణుల కష్టాలను ఎగిరి నాయి బ్రాహ్మణులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందించేలా చూస్తూ మరిన్ని సంక్షేమాల కోసం నిబద్ధతతో పోరాడి సాధించే వ్యక్తినే ఎన్నుకొని సంఘ అభివృద్ధికి దోహదపడాలని బీసీ బంద్ పథకంలో నాయి బ్రాహ్మణులకు లబ్ధి జరిగేలా చూడాలని 50 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణు లకు పెన్షన్ అందే విధంగా చూడాలని కృషి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో అధ్య క్షుడి పదవి కోసం పోటీ పడుతున్న మేడిపల్లి కరుణాకర్ మామిడాల బాలకృష్ణ కస్తూరి సతీష్ వీరిలో సరైన నాయకుని ఎన్నుకొని సంఘ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో మాచర్ల అనిల్ సింగారపు శ్రీధర్, కట్కూరి చంద్రమౌళి, వనపర్తి శ్రీనివాస్, వనపర్తి నవీన్, రాజు, యాకయ్య సురేష్, స్వామి, రాజు, రమేష్, రఘు, నాగేష్, శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.. బిఆర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చాక్ లో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, నినాదాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ జెడ్పి చైర్మన్ తీగల రవీందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ జోగిని శంకర్ సిరిగిరి రామచందర్ నరాల శేఖర్ నాయకులు రామతీర్థపు రాజు కుమ్మరి శ్రీనివాస్ గడ్డం హనుమాన్లు ఏష తిరుపతి నరాల దేవేందర్ కటకం మల్లేశం వెంగళ శ్రీకాంత్ గౌడ్ అంజని కుమార్ సత్యనారాయణ రెడ్డి వాసాల శ్రీనివాస్ పిట్టల వెంకటేష్ కొండ కనకయ్య కొండ కనకయ్య చేపూరి రవీందర్ వాసాల శ్రీనివాస్ లిక్కిడిమహేందర్ అంజద్ పాషాలు

# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలిగా వెల్లి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్ ఏఎంసి డైరెక్టర్ తోటరాజు వంగపల్లి శ్రీనివాస్ కొక్కుల రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపూజీ వచనాలయంకు నూతన డైరెక్టర్లుగా గెలిచిన కొవ్వురి జగన్ ,సంపత్





నీలగిరి వార్త

నిజాంబాద్ పట్టణంలోని ప్రసిద్ధ బాపూజీ వచనాలయంకు నూతన డైరెక్టర్లుగా మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కోవూరి జగన్ మరియు కసుబ సంపత్ ఎన్నిక కావడం ఇద్దరు ఉమ్మడి జిల్లాలో కీలక నాయకులు కావడం వల్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శించి సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గంలోని లింగంపల్లి గ్రామంలో మరణించిన దుమాల నర్సయ్య మల్లమ్మ ఫాజుల్ నగర్ లో మరణించిన కొండవేణి నర్సయ్య వేములవాడ పట్టణంలో మరణించిన లింగాల భారతీ దేవి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి కౌన్సిలర్ నిమ్మషెట్టి విజయ్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ మహేష్ లిక్కిడి మహేందర్ పర్వేజ్ దుమాల దేవయ్య, ఆదిరెడ్డి రాజిరెడ్డి రమేశ్ తిరుపతి శ్రీనివాస్ శివ సామ లచ్చిరెడ్డి సామ నరసింహా రెడ్డి ఆకుల వెంకటేష్ చెరుకు దేవయ్య నాగుల వేణుగోపాల్ బైరగోని అంజయ్య రేగుల శంకరయ్య కీసరి రామచంద్రం పురపాటి చంద్రరెడ్డి సిద్ధం రమేష్ పురపాటి శ్రీనివాస్ రెడ్డి గడ్డం రాజేశం దండవేణి మల్లేశం తదితరులు.

# 21వ డివిజన్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొండా దంపతుల ఆదేశాల మేరకు తెలంగాణ ప్రధాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు 21వ డివిజన్ లో కార్పొరేటర్ ఎండీ పురా□న్ ఆధ్వర్యంలో తిలక్ రోడ్ లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ కార్యక్రమం ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సోనియాగాంధీ మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిందని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోవాలని సోనియా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

60 ఏండ్ల కళ సాకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ఆధ్వర్యంలో నీరుకళ్ళ గ్రామంలో జై సోనియమ్మ నినాదాల మధ్య ఘనంగా నిర్వహించారు, తెలంగాణను అందించినందుకు తెలంగాణలో మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు పేద మహిళలకు చీరలు,ఆరటి పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించి తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అన్నారు.దేశ ప్రధాని పదవి వచ్చినా వద్దనుకొని వదిలిన మహానేత అన్నారు.గడిచిన పదేళ్లలో పార్టీ కోసం కష్టపడి అనేక మంది కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారు. ఆస్తులను అమ్ముకున్నారు,ప్రాణాలు పోగొట్టుకున్నవారు ఉన్నారు. అయినా పార్టీని వదులుకోలేదు. పార్టీలోని ప్రతి కార్యకర్తలకు మాట ఇస్తున్నాన్నారు. ఇది పేదల ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ అమలు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఆత్మకూరు మాజీ జెట్పీటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ ఎంపిపి మార్క సుమలత రజినీకర్ మాజీ ఎంపిటిసి, అర్షం, వరుణ్ గాంధీ,గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెరా ప్రేమ్ చంద్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, పోనుగోటి సత్యనారాయణ మాజీ సర్పంచ్ అక్కల కుమార్, యండి గఫూర్,పి,కోటి అన్నదాత కుమార్,కే.రాజు,వై,నాగరాజు,శ్రావణ్, డి రాజు ఎ,శ్రీనివాస్ ఎ.విష్ణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రజావాణి ప్రజల సమస్యలపై వినతులను స్వీకరించిన కలెక్టర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి,వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 104 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్కువగా రెవెన్యూ సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, మిగతా శాఖల వారీగాడి ఆర్ డి ఓ 2, జి డబ్ల్యూ ఎం సి 1, సివిల్ సప్లై 7, పోలీస్ డిపార్ట్మెంట్1, డిఎం అండ్ హెచ్ వో 3,డి డబ్ల్యూ 1, రీజినల్ కోఆర్డినేటర్ టి ఎస్ డబ్ల్యూ ఆర్ఎస్2, జిల్లా వ్యవసాయ శాఖ7, జిల్లా పంచాయతీరాజ్ ,3 జిల్లా విద్యాశాఖ అధికారి 4,జిల్లా ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పశుసంవర్ధక శాఖ 1,ఇరిగేషన్ 3, జడ్పీ సీఈవో 5, ఎల్డీఎం 2, డి టి డబ్ల్యూ ఓ1 ఆర్ టి ఏ 3 శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబదిత శాఖల అధికారులకు ఎండార్స్ చేయడమైనది.ప్రజావాణి కార్య్రమానికి జిల్లా అధికారులు నిబద్ధతగా హాజరు అవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారధ ఆదేశాలు కలవని విధిగా ప్రజావాణి కి జిల్లా అధికారులు హాజరు అవ్వాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యసాయ అధికారి అనురాధా,డిసివో నీరజ, వరంగల్ తహసిల్దాఆర్ ఇక్బాల్ కలెక్టరేట్ సుపెరీండెంట్ విశ్వప్రసాద్ విధ్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**పెద్ద ఎత్తున హాజరైన కొండా అభిమానులు, తూర్పు కార్పొరేటర్లు, యూత్ కార్యకర్తలు, మహిళలు**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పులోని పోచమ్మ మైదాన్ కూడలి వద్ద కొండా దంపతుల ఆదేశాల మేరకు, డిసెంబర్ 9వ తేదీ సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గోపాల నవీన్ రాజ్ కేక్ కట్ చేసి, 500మందికి అన్నదానం చేశారు. కొండా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, తూర్పు కార్పొరేటర్లు చింతాకుల అనిల్, ఎండి ఫురా[illegible]న్, ఓని స్వర్ణలత భాస్కర్, కావేటి కవిత యాదవ్, కేడల పద్మ, గుండు చందన, ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, పోశాల పద్మ, వస్కుల బాబు, బాలినే సురేష్, మరియు తూర్పు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట వేణు, బస్వారాజ్ రాజ్ కుమార్, మీసాల ప్రకాష్, ఎలుగం సత్యనారాయణ, వసీమ్, సయ్యద్ మోసిన్, మబ్బు ప్రవీణ్, ఖుర్షిద్, జక్కం ప్రవీణ్, గడ్డమీది రాజేష్ గౌడ్, జన్ను రవి, కొల్లూరి మల్లేశం పల్లంకొండ హరి యూత్ నాయకులు సిలివేరు రాజు, రాజేష్, రాకేష్ రెడ్డి, అజార్, వినయ్, సోషల్ మీడియా విభాగం శ్రీరామ్, మహిళా నాయకురాళ్లు స్వప్న గౌడ్, ప్రవంతి, తోట రాణి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రామాలు ఆపాలి: అశ్వాపురం బిఆర్ఎస్ నాయకులు

నీలగిరి వార్త, అశ్వాపురం డిసెంబర్ 12 :
నవోదయ తరలింపు విషయంలో అశ్వాపురం బిఆర్ఎస్ నాయకులు హైడ్రామాలు మానుకోవాలి అని ఓరుగంటి బిక్షమయ్య అన్నారు.
కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో సోమవారం ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ ,కేంద్రీయ విద్యాలయం అనేది బిఆర్ఎస్ నాయకులు గమనించాలని, విద్యాలయం ఎక్కడ పెట్టాలన్నది కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉంటుందని అది కేంద్రప్రభుత్వ నిర్ణయిస్తుంది, నవోదయ తరలిపోయిందని బిఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెట్టాల్సిన అవసరం లేదు. ఆనాడు నియోజకవర్గంలో పలుచోట్ల భూ సేకరణ కోసం సర్వే మాత్రమే జరిగింది, కానీ ఎక్కడ పెట్టాలన్నది ఇంతవరకు ఫైనల్ కాలేదని , 1.50కోట్లతో రోడ్డుకి టెండర్లు పిలిస్తే, మరి ఆరోడ్డు నేటికీ ఎందుకు వేయడం చేతకాలేదో మండల ప్రజలకి మాజీ ఎమ్మెల్యే చెప్పాలి అని ప్రశ్నించారు . పాలిటెక్నిక్ కాలేజీ విషయం లో కూడా బిఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. అధికారం కోల్పోయేసరికి ఏమి చేయాలో దిక్కు తోచక, మతిస్థిమితం కోల్పోయి ప్రతిదానికీ చౌకబారు రాజకీయాలు చేస్తే సహించేది లేదని,మీ ఉనికి కోసం మా నాయకులపైన, మా శాసనసభ్యుల పైన, మంత్రులపైన విమర్శలు చేసే స్థాయి మీకు లేదని గుర్తుంచుకోవాలి.



స్థాయికి మించి అవాక్కులు, చెవాక్కులు పేల్చితే మా కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మాజీ సర్పంచులు బానోత్ సదర్ లాల్, బట్ట సత్యనారాయణ, కొండ బత్తుల ఉపేందర్, తెల్లం వీరభద్రం, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకట రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చా నరసింహారావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, గుర్రం చెన్నయ్య, నాయకులు మట్ట వీరభద్రారెడ్డి, పద్దం నరసింహారావు ,తాటి రాంబాబు ,కలేటి వీరయ్య,భూక్య భద్రం, మైనార్టీ నాయకులు షారుక్ పాషా, వల్లెపోగు బాబు, రావులపల్లి రాము, సామకూరి వెంకన్న, భూతం వెంకన్న, బజ్జంకి వెంకట చారి, పర్శబోయిన సోమ లింగం, కంబాల వెంకన్న, కోటేశ్వరరావు, గొడ్ల నాగేశ్వరరావు, మాదినేని సుబ్బారావు, కంసాని చలమయ్య, సోడే సత్యం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పై చొరవ చూపండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**

**జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం.**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా
1.ఇంజనీరింగ్....21,
2.హెల్త్ సానిటేషన్.....08



3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...02
4.టౌన్ ప్లానింగ్....42
5.మంచినీటి సరఫరా.......05
6.సాధారణ విభాగం.....05
7.హార్టికల్చర్......01
మొత్తం = 84

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి కలెక్టర్ సి పి రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ రాజీనామా చేయాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు వినతి పత్రం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యంగము ప్రకారము రాష్ట్ర మంత్రిగా ప్రమానము చేసిన రాష్ట్ర దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి వెంటనే తన బాధ్యతలకు రాజీనామా చెయ్యాలి అని వరంగల్ జిల్లా %దీఙీ% డిమాండ్ చేస్తు రాజ్యాంగ నిర్మాత %ణతీ. దీతీ%. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దేవాదాయ శాఖ మంత్రిగా ఆలయాల గోశాలలో వుండే గోవులను అదే మంత్రి బాధ్యత లో వుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు తన సిఫార్సు లెటర్ తో వేములవాడ ఆలయం లోవున్న 60 గోవులను గోశాల పరిమానము గోశాల విస్తీర్ణం పరిమితి దేవాదాయ శాఖ కు చెందిన ఏ ఉద్యోగి పర్యవేక్షించకుండ ఆ మండలంలోని పశు వైద్యుని సంప్రదించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కు గోవులను అప్పగించి అందులో 49 గోవుల ను కబేలాకు తరలించడం బీజేపీ జిల్లా పార్టీ తీవ్రంగా కండిస్తున్నవి భాధ్యత యుతమైన సంబంధిత శాఖమంత్రిగా ఒక ఆలయానికి సంబంధించిన గోవులను వధించడానికి సహకరించిన మంత్రి కోండ సురేఖ తక్షణమే రాజీనామా చేయాలి ఏ ఆలయం నుండి ఆయన రెండు కి మించి గోవుల ను ఏ గోశాలకు తరలించకూడదు అనే నిబంధన వుంది ఆయన 60 గోవులను తరలించడానికి సపార్సు చేస్తారు, మంత్రి గా స్వయంగా గోవులను కాబేలాలకు తరలించేందకు సహకరించిన మంత్రి గారిని ప్రసిక్యూషన్ చేయాలి లేదంటే బీజేపీ ఈతర హిందూ సంఘాలు, %చీ+టా% ఆర్గనైజర్లను కలుపుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రి కొండా సరేఖను భర్తఫ్ చేసే వరకు



ఆందోలను ఉధృతం చేస్తాము తక్షణమే పోలీస్ లు గోవులకు కబెలాకు తరలించిన నిందితులను పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి సిఫారసు లెటర్ ఇచ్చిన మంత్రి పై కూడా కేసు నమోదు చేయాలి సంబంధిత గోశాలను రద్దు చేసి మిగిలిన గోవులను సురక్షిత గోశాలకు తరలించాలి, దేవాదాయ శాఖ అధికారులు జిల్లా లో వున్న అన్ని గోశాల లను సందర్శించి వాటి వివరాలు తెలుసుకోని రికార్డ్స్ మైంటైన్ చేయవలసిన బాధ్యత తీసుకోవాలి దేవాదాయ శాఖ అధికారులు గీసుకొండ లోని గోశాల నిర్వాహలలపై కేసు నమోదు చెయ్యాలి అని %దీఙీ% వరంగల్ జిల్లా డిమాండ్ చేస్తున్నది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సినియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునరెడ్డి , %ం౨% మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, మాదాసు రాజు కోమాకుల నాగరాజు, ముచర్ల ప్రభాకర్, కందుకూరి శ్రీనివాస్ , కోట సతీష్ , చిమ్మని శ్రీకాంత్ , గాదె బీక్షపతి, అల్లి అజయ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 9:
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరిలు నుండి దరఖాస్తులను స్వీకరించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లోహెూ ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,హెూఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని,హెూన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్హెూరాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ ప్రతి నెల నిర్వహించాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు నిర్వహిస్తున్న షెడ్యూల్ ప్రకారము ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 41వ డివిజన్ శంభునిపేట అంగన్వాడి కేంద్రం నందు సూపర్వైజర్ బత్తిని రమాదేవి అంగన్వాడి సాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ పర్యవేక్షణ సహాయక కమిటీ లో చైర్ పర్సన్ గా సర్పంచ్ లేదా కార్పొరేటర్ ,సభ్యులుగా ఆశ వర్కర్, గర్భిణీ స్త్రీ, ఏడు నుండి మూడు సంవత్సరాలు, మూడు నుండి ఆరు సంవత్సరాలు పిల్లల తల్లులు, సైన్స్ టీచర్ ,రిటైర్ ప్రభుత్వ ఉద్యోగి, కిషోర్ బాలిక ,ఇద్దరు వివో ప్రతినిధులుగా ఉంటూ కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ ఉంటారు. ప్రతి నెల వీరిచే అంగన్వాడి టీచర్లు సమావేశ పరచాలి. ఈ కమిటీ వారు అంగన్వాడి సమస్యల పరిష్కారానికి, అంగన్వాడి టీచర్ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో సహాయ సహకారాలు అందించాలి.
ఈ కార్యక్రమానికి అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు , అంగన్వాడి టీచర్లు శాంతకుమారి, మమత, జయ, స్వర్ణలత, ప్రమీల సుజాత ఆయాలు, ఆశాలు,
తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోనియా జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 9:
కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా తల్లి పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ సోనియమ్మకు తెలంగాణ అంటే ప్రత్యేక అభిమానమని, అంతకుమించిన అనుబంధమని అన్నారు. ఆవిడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ పార్టీ నాయకులు, శ్రేణులంతా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్, తాళ్లూరి రాము, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, లింగాల రవికుమార్, ఎయిర్టెల్ నరసింహారావు, మక్కా శేఖర్ గౌడ్, బోడ శ్రావణ్, భానోత్ ఉత్తేజ్ నాయక్, సురేష్ నాయక్, సైదులు, గురుమూర్తి, మాజీద్, అంజనీ కుమార్, బచ్చలకూరి నాగరాజు, పార్వతి రెడ్డి, శ్రీకళా రెడ్డి, హారిక నాయుడు, జిల్లా సాంస్కృతిక విభాగ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా పరీక్ష హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ**

ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 9:
ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 18 నుండి 24 వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామికి మాతృ వియోగం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ తూర్పు 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి అమ్మ, బస్వరాజు సరోజన (67) సోమవారం సాయంత్రం సంరక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. మూడు రోజుల క్రితం గుండె సమస్య రావడంతో సంరక్ష హాస్పటల్లో చేర్పించారు కుటుంబ సభ్యులు. చికిత్స చేసిన హాస్పిటల్ వైద్యులు సోమవారం ఉదయం స్టంట్ వేసి నట్లు సమాచారం. గత మూడు రోజులుగా హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ పొందుతు సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే హైద రాబాద్లో ఉన్న మంత్రి కొండా సురేఖ ఫోన్ ద్వారా పరామర్శించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కార్పొరేటర్ నివాసంకు చేరుకొని పరామర్శించారు. మంగళవారం మధ్యాహ్నం అంత్రక్రియలు కొత్తవాడ లోని స్మశాన వాటికలో జరగున్నట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలదు.

## ఘనంగా సోనియా వేడుకలు

### అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదానం



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 9:
జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) నందు 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా స్వీట్స్ తినిపించుకుంటూ బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారి జన్మదినోత్సవము పురస్కరించుకొని ఖమ్మం నగరం లోని అన్నం సేవా ఫౌండేషన్, అనాథల శరణాలయం నందు సుమారు 300 మంది వృద్ధులకు అనాధలకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ ఆనాడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణం తర్వాత చిన్న పిల్లలను వేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశానికి సేవ చేసిన సుస్థిర భారత నిర్మాణానికి పాటుపడుతూ, 60 ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమం నడుస్తుంది అనేకమంది బలిదానాలు అది చూసి భరించలేక పార్లమెంట్లో తెలంగాణ బిల్లును పాస్ చేసి నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను స్వప్నం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకయ్య, పుచ్చకాయల వీరభద్రం, వడ్డేబోయిన నరసింహరావు, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, తేజావత్ హుస్సేన్, కిసాన్,సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవి కుమార్, జహీర్ భాయ్, కమతం రామక్రిష్ణ, గంగరాజు యాదవ్, రామూర్తి నాయక్,పాషా, సురేష్ నాయక్, నగేష్,అబ్దుల్ అహాద్, ఆలె సాయికిరణ్, అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, చల్లా ప్రతిభారెడ్డి, సుగుణ,భవాని, చంద్రకళ, బోయిన వేణు, యాసబోయిన శ్రీశైలం, రమణ, కోలిపొంగు రమేష్, విప్లవ కుమార్,నాగరాజు, పర్వత శ్రీనివాస్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెంకటరామ జంక్షన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొండా దంపతులు ఆదేశాను సారం కొండా దంపతుల నాయకత్వంలో ఎఐసిసి అగ్ర నేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వెంకట్రామ జంక్షన్ లో శ్రీమ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేసిన టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సీమ సోనియా గాంధీ కి పాలాభిషేకం చేసి పేదలకు పండ్ల పంపిణీ చేసినట్లు అన్నారు తెలంగాణ దేవత శ్రీమ సోనియా గాంధీ గారిని కొనియాడారు అనేక వందల మంది ప్రాణ త్యాగం చేస్తే చలించిన సీమ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్ పాస్ చేసి తెలంగాణ ప్రజలకు కానుకగా ఇచ్చారని అన్నారు సీమ సోనియా గాంధీ ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు కొత్తకొండ శ్రీనివాస్ కొత్తకొండ రవి ఆధ్వర్యంలో జరిగిన ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్ జంగం ప్రభాకర్ మంద శ్రీనివాస్ ఎర్రం కమల్ పోలేపాక విశాల్ బాబు కట్కూరి అన్వేష్ దౌడు నాగరాజ్ కొమ్ము అమర్ పోలేపాక యాకూబ్ బిక్షపతి ఓ దపల్లి రవి శ్యామల మార్కు మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద గూడ లావణ్య పొడిశెట్టి సరళ దేవి జహీరా బరిగల శ్రీలత రామగిరి శ్రీవిద్య ఓడపల్లి రాణి ఓరుగంటి రేణుక కొంపెల్లి సాయిరి సరూప పోకల సునీత నీలం ఉమ దేవి ఎరుకల కొమరమ్మ సామల అనూష బొమ్మగాని స్వప్న మంద స్వర్ణ కూరపాటి మౌనిక పరిగెల శ్రీలత.

## పేద విద్యార్థికి భారత్ వికాస్ పరిషత్ చేయూత



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఉన్నత విద్యలో రాణించడానికి పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ఇంజనీరింగ్ విద్యార్థి భానోత్ వెంకటేష్ కు భారత వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ల్యాప్ టాప్ ను అందజేసి చేయూత నందించారు.సోమవారం హనుమ కొండలోని ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి, హనుమకొండ గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వచ్చి, అధ్యాపకులు బోధించే సబ్జెక్టు లను శ్రద్ధగా వినాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ వారిని తప్పు ద్రోవ పట్టకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ మాట్లాడుతూ తమ కళా శాల పూర్వ విద్యార్థి వెంకటేష్ ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించి హైదరాబాదులోని ఉస్మానియా (ఇంజనీరింగ్) కళాశాలలో బి టెక్ ప్రథమ సం"ము చదువుతున్నట్లు తెలి పారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి భారత్ వికాస్ పరిషత్ లాప్‌టాప్ అందజేయడం అభినందనీ యమని అన్నారు .ఇంకా, ఈ కార్యక్రమం లో బీవీపీ బాధ్యులు కే. సత్యనారాయణ, జైపాల్ రెడ్డి, డా. శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, డా. ప్రవీణ్ కుమార్ పెద్ద సంఖ్యలో పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

### ఐటీడీఏపీఓ రాహుల్



భద్రాచలం నీలగిరి వార్త :
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉద్దీపకం బుక్లెట్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేలా సంబంధిత స్పెషలాఫీసర్లు హెచ్ఎం, వార్డెన్, సబ్జెక్ట్ టీచర్లకు సూచిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. సోమ వారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరి జన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అర్జీలు పెట్టు కుంటున్నారని, ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్డిసి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో సున్నం రాంబాబు, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఎస్ఓ భాస్కరన్, ఏ పీ ఓ పవర్ ఏ ఈ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ మనిధర్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, టీచర్ పద్మావతి, జిసిసి మమత,జేడీఎం హరికృష్ణ,హెల్త్ విభాగం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసను అరికట్టాలి

### మహిళ సాధికారతకు చట్టం తేవాలి

### ఐద్వా డిమాండ్




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 9:
మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ నుండి జిల్లా పరిషత్ అంబేద్కర్ విగ్రహం వరకు డిమాండ్స్ తో ప్లే కార్డులు ప్రదర్శించి ఈరోజు ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రదర్శన అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వారాష్ట ఉపాధ్యక్షులు బుగ్గ వీటి సరళా గారు , ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ గారు మాట్లాడుతూ దేశంలో రోజు ఏదో ఒక మూల పసి వయసు నుంచి పండు ముసలి వరకు మహిళపై హింస ,అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని అరికట్టాల్సిన పాలకులు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన, పాలకులు ఎవరు మారినా, చట్టాలు ఎన్ని చేసినా అధికారం, డబ్బు ఉన్నవారికి చుట్టాలుగా మారాయని వారన్నారు. పాలకులు కళ్ళు ఉండి గుడ్డివారుగా నటిస్తున్నారని వారు విమర్శించారు. ఇంట, బయట, దోపిడీకి, హింసకు, గురవుతున్న మహిళలను, బాలికలను రక్షించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని మహిళా హక్కుల దినోత్సవం సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగం మహిళలకు ఆహార భద్రత కల్పించాలని ఆదేశించినా పాలకులకు చిత్తశుద్ధి లేక అమలు కావడం లేదన్నారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని అధికారంలోకి వచ్చిన బిజెపి పాలకులు. విపరీతంగా ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజలను జివిస్టి పన్ను విధించి దోచుకుంటున్నారని వారు విమర్శించారు . బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై హింస పెరుగుతున్న దాడులు జరుగుతున్న అరికట్టలేక దోషులనే కాపాడుతున్నారని వారన్నారు. నిచ్చెన మెట్ల మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయటమే స్త్రీ జాతిని వంటింటికి పరిమితం చేయటమే బిజెపి, ఆర్ఎస్ఎస్ ఉద్దేశము అన్నారు.ఆహార పదార్థాల ధరలు పెరిగి అనేక మంది పేద మహిళలు 40% రక్తహీనతతో బాధపడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బలమైనఆహార పదార్థాలు అందక పేద కుటుంబాల పిల్లల్లో ఎదుగుదల లేక బలహీనంగా ఉన్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ మహిళలకు బలమైన పౌష్టికాహారం అందించాలన్నారు. పెరుగుతున్న కూరగాయల ధరలతో పేద ,మధ్యతరగతి, కొనలేక, తినలేక, పౌష్టికాహారం లోపించి వ్యాధుల బారిన పడి వేలు, లక్షలు, ప్రైవేటు హాస్పటల్ ఖర్చులు భరిస్తున్నారని కుటుంబ ఆదాయం 50 ,60 శాతం వైద్య ఖర్చులకే పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.వైద్యం ఖర్చులను ప్రభుత్వమే భరించాలని మహిళా సాధికారతకు 33% రిజర్వేషన్ చట్టసభల్లో ఆమోదించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వితంతువులు, వికలాంగులు ,పేదలు పెన్షన్కు దరఖాస్తు చేసి రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ నాగ సులోచన, పి ప్రభావతి, పెంట్యాల సుమతి, సంఘం జిల్లా నాయకురాలు జొన్నలగడ్డ సునీత,జి రజిత ,కె అమరావతి ,టి.కృష్ణవేణి ,ఎం పద్మ, అరుణ ,అమీన, బి అజిత, ఫరీదా, సునీత, టి.కృష్ణవేణి, కే ఉమావతి, మాదినేని లక్ష్మీ, మచ్చ మనీ ,టి విజయ ,బి వెంకట్రావమ్మ , డి సుగుణమ్మ, కుమారి, ఎన్ పావని, బి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీకి సమస్యల హారం

### బీఆర్ఎస్ ఎంపీల వినతి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 9:
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడంతో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అర్హులైన పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని తహశీల్దార్కు వినతి పత్రం అందజేత



భద్రాచలం నీలగిరి వార్త :
భద్రాచలం తహాసిల్దార్ కి అర్హులైన పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం భద్రాచలం పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 88 ఇళ్ల విషయంలో పేదలకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అర్హులైన పేదలకు మరోసారి అన్యాయం జరిగిందని, రాజకీయ పార్టీల, ప్రజాప్రతినిధుల చెప్పు చేతల్లో ప్రభుత్వ అధికారులు ఉంటే పేదలకు సొంత ఇంటి కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ అధికారులు ఏ విధంగా ఎంక్వయిరీ చేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులని ప్రకటన చేస్తారో బహిర్గతం చేయాలని అన్నారు. వరద ముంపు బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే 250 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల లిస్టుని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కలుపుకొని ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణవేణి, మహజన మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, పట్టణ నాయకులు ఎస్.కె రహిమ, రావుల నిర్మలమ్మ, మేరీ, బానోత్ స్వాతి, లక్ష్మి, వేముల దుర్గ, దుబ్బల కళావతి, బుర్ర నాగలక్ష్మి, ఉష, దేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున ఆంధ్రా నుండి ఛత్తీస్ ఘడ్ కు అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

భద్రాచలం నీలగిరి వార్త :
స్థానిక బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఆపకుండా వెళ్లిపోతున్న లారీనీ వెంబడించి ప్రభుత్వ జూనియర్ కాలేజి వద్ద అడ్డుకుని సుమారు 285 క్వింటాళ్ల రేషన్ బియ్యంను సీజ్ చేసి రేషన్ బియ్యాన్ని జీసీసీ గోడౌన్ కు తరలించి లారీని పి ఎస్ కు తరలించిన సివిల్ సప్లై అధికారి సుంకరి శ్రీనివాస్ పేద ప్రజల బియ్యం పక్క దారి పడుతున్న ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి.కానీ సుమారు 285 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఇలా పెద్ద మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసారు.సోమవారం సివిల్ సప్లై అధికారులు గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లు చేస్తుండగా అనుమానాస్పదంగా వెళుతున్న ఛత్తీస్ ఘడ్ లారీని ఆపడానికి ప్రయత్నించగా డ్రైవర్ లారీ ఆపకుండా పారిపోతున్న సమయంలో వెంబడించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో లారీని అడ్డుకుని ప్రశ్నించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలుసుకుని రేషన్ బియ్యాన్ని జిసిసి గోడౌన్ కు తరలించి కేసు నమోదు చేసి లారీ నీ .పి .ఎస్ కు సివిల్ సప్లై అధికారులు తరలించారు. రేషన్ బియ్యం విలువ సుమారు 10 లక్షలు ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు.

# రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయినా ఎంపీ రవిచంద్ర

### కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాల్సిందిగా వినతి పత్రం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు.ఢిల్లీలోని రైల్ భవన్ లో సోమవారం సాయంత్రం వారు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.తమ తెలంగాణలోని రైల్వే ప్రధాన కూడలి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా కోరారు.తమ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమ కాలం నుంచి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం,ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు గుర్తు చేశారు తెలంగాణ ప్రజల ఈ న్యాయమైన డిమాండ్స్ గురించి కేసీఆర్ పలుమార్లు ప్రధాని నరేంద్రమోడీ సంబంధిత మంత్రులను కలిసి కోరడం,లేఖలు రాయడం జరిగిందని వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ 50ఏండ్ల కల అని,ఇది కలగానే మిగిలిపోకుండా ఈ విషయమై తక్షణమే సుస్పష్టమైన ప్రకటన చేయాల్సిందిగా, కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాల్సిందిగా రవిచంద్ర,వినయ్ భాస్కర్ లు అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భాలలో కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేటలో కాకుండా పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ఏర్పాటు చేసి తెలంగాణకు అన్యాయం చేయడాన్ని వారు రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు.ఇప్పుడు అదే మాదిరిగా కాకుండా ఖాజీపేటలో ఏర్పాటు చేసేందుకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నిధులు విడుదల చేయాల్సిందిగా వద్దిరాజు,దాస్యం తదితరులు రైల్వే మంత్రిని కోరారు.ఖాజీపేటలో నెలకొల్పనున్న ఫ్యాక్టరీలో ఏ తరహా కోచ్ లను తయారు చేయనున్నారో..అవి గూడ్స్, ప్యాసింజర్,వందేభారత్,ఏసీ బోగీలలో ఎటువంటివి తయారు చేస్తారో స్పష్టతనివ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని,ఖాజీపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని,చిరు వ్యాపారులకు ప్రత్యేక జోన్స్ కేటాయించాలని, ప్రయాణీకుల సౌకర్యార్థం ఆటో స్టాండ్ ను దూరంగా కాకుండా స్టేషన్ కు సమీపాన ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు,ఎన్.రమేష్,శంకర్, అఫ్జల్,దశరథ్, అశోక్,జీ.శ్రీను,వినయ్ తదితరులతో కలిసి అశ్వినీ వైష్ణవ్ ను శాలువాతో సత్కరించారు, వినతిపత్రాన్ని మంత్రి సావధానంగా చదివి సానుకూలంగా స్పందించారు.